# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం ప్రభాత వార్త



సోమవారం 29, జనవరి 2024 | 16 పేజీలు




## పెద్దమ్మ గుడిలో భక్తుల సందడి

8వ పేజీలో...

# జన సంద్రంగా.. భద్రగిరి

- ఇసుకేస్తే రాలనంత భక్తసందోహం
- కిక్కిరిసిన భక్తులతో మరింత ఆధ్యాత్మిక శోభ
- చిత్రకూట మండపంలో రామయ్య కళ్యాణం
- అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న దంపతులు
- భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్న యంత్రాంగం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు భద్రాద్రి చేరుకోవడంతో స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ముఖ్యంగా సెలవుదినాల్లో ఆదివారం చివరి రోజు కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతా రామ లక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామ నామం తో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని దేవస్థాన తలుపు తెరిచారు.

2వ పేజీలో...

2లో..



## అక్రమానికి.. తలుపులు తెరిచిందెవరు ?



- ఫ్రూట్‌కోడ్ జారీచేసే అధికారం ఎవరిది
- డివిజనల్ ఆఫీసర్‌ని దాటుకుని అనుమతులెలా వచ్చాయి
- పామాయిల్ చట్టంలోని జోనల్ వ్యవస్థ మాటేమిటి
- మనం రాసుకున్న చట్టాలకు మనమే నిప్పు పెడదామా
- ఎర్రుపాలెం కల్లోలంపై సవాలక్ష సందేహాలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ఎర్రుపాలెం ఫ్రూట్‌కోడ్ కల్లోలపు వ్యవహారం క్షణానికో ఆసక్తికర మలుపులు తిరుగుతున్నది. జనవరి-2020 నుంచి అక్టోబర్-2021 మధ్య కాలంలో కేవలం 20 మాసాల్లో 2.33సెంట్ల భూమిని చూపించి కళ్ళు బైర్లు కమ్మేలా 32వేల టన్నుల ముడిపామాయిల్‌ని ఫ్యాక్టరీలకు సరఫరా చేసిన ఉదంతం.,ఫెడరేషన్ ని అతలాకుతలం చేస్తున్నది. అశ్వారావుపేట జోన్ పామాయిల్ రైతు సంక్షేమ సంఘం ఈ నేపథ్యాన్ని ఒక భారీ కుంభకోణంగా గౌరవ హైకోర్ట్ ముందుంచడం, న్యాయస్థానం విచారణకు స్వీకరించడం చకచకా జరిగిపోయాయి. ఈ విషయాలు పాఠకులందరికీ విదితమే. ఐతే ఇప్పుడు అనేక సందేహాలు సగటు రైతు మెదళ్ళను తొలిచేస్తున్నాయి.



## గడువులోగా సీఎంఆర్ రైస్ డెలివరి చేయాలి

- లక్ష్యం చేరని మిల్లర్లు బ్లాక్ లిస్ట్‌లోకే
- అదనపు కలెక్టర్ మధుసూదన్

16వ పేజీలో...


## దశదినకర్మ



కీ॥శే॥ ఇంజం దుర్గమ్మ గారు

మరణం :19-01-2024

తేది: 19-01- 2024 శుక్రవారము రోజున మా అమ్మగారు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతించుచున్నాము.

తేది :29-01-2024 సోమవారం రోజున దశదినకర్మ జరుపబడును.

తామెల్లరు విచ్చేసి మా అమ్మగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి.

ఇట్లు : ఇంజం వెంకటనర్సయ్య

కార్యస్థలం : గణేష్ గార్డెన్స్, SFS స్కూల్ దగ్గర, రఘునాధపాలెం,ఇల్లందు రోడ్, ఖమ్మం

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

# భక్తజన సంద్రంగా భద్రగిరి

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో పవిత్ర గౌతమీ నది నుండి జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం, సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీస్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. అంతరాలయంలో గోత్రనామార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. తదనంతరం శ్రీస్వామి వారికి, ఉపాలయంలో కొలువైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారికి, ఆంజనేయస్వామి, భద్ర మహర్షికి ప్రసాద నివేదన చేశారు. ప్రత్యేక పల్లకీలో శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ఆశీనులను చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళ్యాణ తంతులో భాగంగా శ్రీరామ సహస్ర నామార్చన, తదుపరి క్షేత్రమహత్యాన్ని వివరించడం జరిగింది. కళ్యాణతంతులో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుమూహుర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ మంత్రముగ్ధులయ్యారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అభిషేకం, సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవ



కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. లడ్డూ కౌంటర్ల వద్ద శ్రీస్వామి వారి ప్రసాదాల కొరకు భక్తులకు బారులు తీరడంతో భక్తులందరికి లడ్డూ ప్రసాదం అందేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా దర్శనార్థం వచ్చిన భక్తులందరూ నిత్యాన్నదాన సత్రంలో శ్రీస్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# అక్రమానికి తలుపులు తెరిచిందెవరు ?

(మొదటి పేజీ తరువాయి..)

అవేమిటో పరిశీలిద్దాం.

**ఫ్రూట్‌కోడ్ జారీ చేసే అధికారం ఎవరిది ?**

ఏదేని ఒక రైతు తాను పండించిన పామాయిల్ గెలలను ఫ్యాక్టరీకి పంపాలంటే ఫ్రూట్‌కోడ్ కేటాయిస్తారనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సదరు రైతుకి ఎంత విస్తీర్ణంలో తోట ఉన్నదో ఇందులో చాలా స్పష్టంగా పేర్కొంటారు. అందుకు అనుగుణంగానే దిగుబడులు సర్వసాధారణం. ఐతే ఎర్రుపాలెం పేరుతో ఏలూరు మహిళకు కేటాయించిన కోడ్‌మీద 20 నెలల్లో ఆమెకు నిర్దేశించిన కేవలం 2ఎకరాల 30 సెంట్లలో ఏకంగా రూ.32కోట్ల విలువైన వ్యవసాయం చేయడమంటే.,ఇది ప్రపంచంలో 8 వ వింతకాక మరేమిటి ? అంతే కాదు అసలామెపేరిట ఈ మండలంలో సెంటు సాగుభూమి కూడా లేకపోవడం గమనార్హం. అంటే ఫ్రూట్‌కోడ్ జారీ దశలోనే అక్రమానికి బీజం పడినట్లు కనిపిస్తున్నది. ఆయిల్‌పాం డివిజనల్ కార్యాలయంలో ఒక ఫీల్డ్‌ఆఫీసర్ ఉంటారు. రైతుకి కోడ్ అవసరమైన సందర్భంలో ఆతనే నేరుగా ఈ అధికారికి దరఖాస్తు చేసుకోవడం పరిపాటి. తర్వాత ఫీల్డ్‌ఆఫీసర్ నిజంగా ఆ రైతుకి పొలం ఉన్నదా లేదా.,ఒకవేళ ఉంటే అందులో దిగుబడి మొదలయిందా లేదా అనే అంశాలపై క్షుణ్ణంగా తనిఖీ చేసి.,తాను సంతకం చేసిన రిపోర్ట్‌ని డివిజనల్ మేనేజర్‌కి సమర్పిస్తారు. దీని ఆధారంగా ఆయన విషయాన్ని హెడ్డాఫీస్‌కి పంపి.,కోడ్ తెప్పించి ఇస్తారు. ఇది ప్రాసెస్. మరి ఇలాంటి ప్రాథమిక నిబంధన అనుసరించాల్సిన పరిస్థితుల్లో అసలు సదరు ఏలూరు మహిళ పేరుతో ఎర్రుపాలెంలో సాగుభూమే లేనప్పుడు " లేనిది ఉన్నట్లుగా రిపోర్ట్ " చేసిన ఫీల్డ్‌ఆఫీసర్ ఎవరు? అతనికి ఆ అవసరం ఎందుకొచ్చింది ? ఈ విషయంలో ఎక్కడో హైద్రాబాద్‌లో ఉన్న ఆయిల్‌ఫెడ్ ఆఫీసర్లను తప్పు పట్టడానికి వీలుకాదు. ఎందుకంటే వాళ్ళొచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం లేదు. కాబట్టి ముందుగా ఫీల్డ్ విజిటిచేసిన ఉద్యోగికే ఇది చుట్టు కునే ప్రమాదం ఉంది. అసలు రైతుహోదాలో ఏలూరు మహిళ దరఖాస్తు చేశారా లేదా.,లేకుండానే కథ నడిచిందా అనేదీ అనుమానంగానే ఉన్నది. ఇది ప్రాథమికంగా ఉన్న అంశం. ఇకపోతే.,సరే ఫీల్డ్ ఆఫీసర్ సిఫార్సు మేరకు ఫ్రూట్‌కోడ్ ఇచ్చేశారు. తర్వాత కేవలం 2.33 సెంట్ల భూమిగల కోడ్‌మీద కోటానుకోట్ల ఎఫ్‌ఎఫ్‌బి రికార్డు అవుతున్నప్పుడు ఈ దశలో మా త్రం హైద్రాబాద్ అలర్ట్ అవ్వకపోవడంతో అనుమానాలు మరింత పెరిగిపోతున్నాయి.

**జోనల్ వ్యవస్థకు విలువెక్కడ ?**

తెలంగాణా ఆయిల్‌పాం చట్టంలో జోనల్ వ్యవస్థ నిబంధనను విధిగా అనుసరించి తీరాలి. 11 వ ఛాప్టర్‌లోని సబ్‌సెక్షన్(1) ప్రకారం ప్రభుత్వమే పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ పరిధిలోని సాగుప్రాంతాన్ని నిర్దేశిస్తుంది. తదనుగుణంగా మాత్రమే ఎఫ్‌ఎఫ్‌బి ని ఫ్యాక్టరీలు రైతులనుంచి సేకరించాలని అందులో చాలా స్పష్టంగా సూచించారు. అందువల్ల ఫ్యాక్టరీల మనుగడ అంటూ ఒక నోటిఫైడ్ జోన్‌లో పండిన పంటను ఇతర ప్రాంతా లకు దాటించడం కుదరదు. కాబట్టి ఈవిషయంలో సమర్థించుకోవడం స ంకటమే. ట్రేడింగ్ అనే విధానం అసలీ చట్టంలో లేనేలేదనే విషయాన్ని ఇంతకుముందే చెప్పుకున్నాం. ఒకవేళ అనివార్యపరిస్థితుల్లో అనుమతించినా, అన్ని కోట్ల టర్నోవర్‌కి "జీఎస్‌టీ" ఎందుకు జమ కాలేదనే ప్రశ్న వస్తుంది. ఈవిషయంలోనూ అందరూ బాధ్యులవుతారు. అందుకనే నిలువునా వణుకుతున్నట్లు ప్రముఖ దినపత్రికలో వార్తలు కూడా మొదలయ్యాయి. రాజీ ప్రయత్నాలకు తెరతీసినట్లుగా అందులో వివరించారు. పర్యవసానాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయో రైతులంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.

## అక్రమ తెల్ల రాయి నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామంలో అక్రమంగా తెల్లరాయి (క్వార్జ్) నిల్వ ఉంచిన వారిపై చర్యలు చేపట్టాలని ఏఎస్పీ, ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సొంది మల్లుదొర అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం చెరుపల్లి గ్రామంలో నిల్వ ఉంచిన తెల్లరాయి



ప్రదేశాన్ని ఏఎస్పీ, ఏవీఎస్పీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సొంది మల్లుదొర మాట్లాడుతూ .. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆంధ్రలోని చింతూరు ప్రాంతంలో తెల్లరాయిని తవ్వి తెలంగాణలోని దుమ్ముగూడెం మండలం చెరుపల్లిలో అక్రమంగా నిల్వ చేయడాన్ని ఆయన ఖండించారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీలో ఉన్న ఖనిజ సంపదను ప్రైవేటు వ్యక్తులు దోచుకుని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని, అక్రమంగా తెల్ల రాయి వ్యాపారం చేసే వారిపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఎస్పీ, ఏవీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ కార్యదర్శి కొర్సా రామచంద్రయ్య, రేసు రాంబాబు, రేసు నాగేశ్వరరావు, సున్నం నాగేశ్వ రరావు, పెసా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# 'తోక లేని పిట్ట' జాడే లేదు

**నాడు లేఖ రాయడం ఒక కళ**

**ఇంటికి వచ్చిన లెటర్ చదవడం సంబరం**

**పలకరింపులైనా,ఆహ్వానాలైనా.. అన్నీ ఉత్తరంలోనే**

**కరకగూడెం,ప్రభాతవార్త:**



తోకలేని పిట్ట తొంబై ఆమడలు పోయే.రెక్కలు లేని పిట్ట గూటికి సరిగ్గా చేరింది.అంటూ చిన్నారులకు బుదులుకు పెద్దలు ఉత్తరం పై పొడుపుకథలు వేసేవారు.ఉభయ కుశలోపరి, గంగా బాగిరథి సమానురాలైన అమ్మగారికి ,దైవ సమానురాలైన నాన్నగారికి చిరం జీవికి ఆశీస్సులు అని ఇంటికి వచ్చిన పలకరింపులు ఉండేవి..ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాల ఫలాలు అరచేతిలోకి రావడంతో అప్పటి వరకు చేతిలో ఉన్న ఉత్తరాలు క్రమంగా కనుమరుగయ్యాయి. ఉత్తరాలతో మనిషి పెన వేసుకున్న ఆత్మీయానుబంధాలు కూడా కాల క్రమంలో మెల్లిగా విడిపోయాయి. ఒకనాడు క్షేమ సమాచారం తెలుసుకునేందుకు రోజుల సమయం పట్టిన పరిస్థితులనుంచి.. నేడు అదే క్షేమ సమాచారాన్ని క్షణాంతరాల నుంచి కూడా క్షణాల్లో తెలుసుకునేంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.దీంతో సహజంగానే ఉత్తరాలు జాడలేకుండా పోయాయి.కానీ వాటితో ఉన్న అనుబంధాలు,అనుభూతులు ఇప్పటికీ నెమరవేసు కోదగినవే,బహుళ ప్రయోజనాలతో విప్లవంలా వచ్చిన సెల్ ఫోన్లతో ఉత్తరాలే కాకా పోస్టు మ్యాన్‌లు కనుమరుగయ్యారు.ఇటు పోస్టాఫీసుల ప్రభావం కోల్పోయాయి. ఇదే సమయంలో సమాచార వ్యవస్థను సాంకేతికంగా మరింత చేరువ చేసినప్పటికీ ఉత్తరాలను చేతితో రాయడం వాటిని అందుకునేవారిని సంబోధించడం,వచ్చిన ఉత్తరాలను నోరార చదవడం,కొన్నింటిని దాచుకొని మరీ మళ్లీ మళ్లీ చదువుకోవడం వంటి తృప్తిని మాత్రం తమతోపాటు తీసుకెళ్లిపోయాయి మన తోకలేని పిట్టలు.

**ఉత్తరమే నాటి సమాచారం**

1970 క్రితం గ్రామాల్లో టెలి కమ్యూనికేషన్ వ్యవస్థ లేకపోవడంతో బంధువులు,మిత్రుల సమాచారాన్ని తెలుసుకోవాలన్న ప్రభుత్వ కార్యాలయాలకు అర్జీలు పంపాలన్నా ఉత్తమ ప్రధానమయ్యేది అప్పట్లో 15 పైసలకే కార్డు ఉత్తరం,35 పైసలకు ఇన్‌లాండ్ కవర్,50 పైసలకు బుక్ పోస్ట కవర్ ఉత్తరం వంటివి పోస్టాఫీసుల్లో అందుబాటులో ఉండేవి.ఉత్తరాలకు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ ఉండేది. బతుకుదెరువుకోసం పట్టణాలకు వసల వెళ్లిన వారు గ్రామాల్లోని తమ కుటుంబాలకు తమ యోగక్షేమాల సమాచారాన్ని పోస్టుకార్డు ద్వారానే తెలియజేసేవారు.ఇలా క్షేమ సమాచారం తెలుసుకోవడానికి ఒక్కోసారి 10 రోజులకు పైగా సమయం పట్టేది.సుదూర ప్రాంతాల్లో ఉన్నవారికి ఏమైన ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో, మరణించిన సమయాల్లో పోస్టాఫీసు నుంచి టెలిగ్రామ్ ద్వారానే సమాచారం అందేది.అప్పట్లో దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను, శుభకార్యాలకు ఆహ్వానించాలంటే పోస్టు కార్డు ఉత్తరానికి నాలుగు మూలల పసుపు,కుంకుమలు రాసి పంపేవారు.పోస్టు మ్యాన్ ఇంటి ముందుకు వస్తే ఎలాంటి కబురు వచ్చిందోనని ఆత్రుత ఉండేది. ఉత్తరం రాయడానికి,వచ్చిన ఉత్తరంలో ఉన్నసమాచారాన్ని తెలుసుకోవడానికి చదువుకున్న వాళ్లకోసం గ్రామాల్లో వెతుకులాడి బతిమిలాడే పరిస్థితి ఉండేది.

**బ్యాంకులుగా మారిన పోస్టాఫీసులు**

ఒకనాడు ఉత్తరాల బట్వాడాకు,మనిఆర్డర్లు పంపేందుకు,పొదుపు పథకాలు అందించేందుకు ప్రధాన కేంద్రాలుగా ఉన్న పోస్టాఫీసులు కాలానుగునంగా అవిహూ డా తమ దృక్పథాన్ని మార్చుకున్నాయి.ఫిక్స్‌డ్ డిపాజిట్లు,రికరింగ్ డిపాజిట్లు సేకరిస్తూ,భీమా పాలసీలు అందిస్తూ బ్యాంకులుగా రూపాంతరం చెందాయి.ప్రజలు కూడా అందివచ్చిన టెక్నాలజీకి అలవాటు పడటం,దానికి మొబైల్ కంపెనీలు సహకరించడం, ఇక టెలికాం కంపెనీలు సహకరించి తమ పోటీ తత్వంతో తక్కువ దరలకు స్మార్టు ఫోన్లు అందించడం ఇక టెలికాం కంపెనీలు కూడ అదేబాటలో నడవడం వంటి కారణాలతో పోస్టాఫీసులు ప్రభావం కోల్పోయాయి. ఉత్తరాలు కనుమరుగయ్యాయి. కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఒక సెల్‌ఫోన్,రెండు సిమ్ములు ఉండటం గ్రామాల్లోని దినసరికూలీలు కూడా సెల్‌ఫోన్లు విరివిగా వినియోగించడం వంటి కారణాలతో ఉత్తరం అంతర్థానమైనట్లు గానే కనిపిస్తుందంటే అందులో అతిశయోక్తిగా లేదు.

**ఇంటర్నెట్ స్మార్ట్ ఫోన్ రాకతో**

ఇప్పుడు ఇంటర్నెట్ స్మార్ట్ ఫోన్ వంటి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలు అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలామందికి చదువు రాకపోయిన వారు కూడా ఫోన్‌ద్వారా దూర ప్రాంతాల్లోని తమ కుటుంబ సభ్యులతో మాట్లాడ గలుగుతున్నారు.ఇప్పుడున్న యువతకు ఉత్తరాల పరిచయం పెద్దగా లేదు వారు ముందుతరం వారు ఉత్తరాలు రాయడాన్ని మర్చి పోయారు.పార్సిల్ల వంటివి పంపాలంటే కూడా ప్రైవేటు సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం పోస్టాఫీసుల్లో పోస్టు కార్డులు, ఇన్‌లాండ్ లెటర్లు బుక్ పోస్టు లెటర్లు కనిపించడం లేదంటే అతిశయోక్తి కాదేమో..

# జిల్లాలో సబ్‌ఇన్‌స్పెక్టర్ల బదిలీలు





క్రైమ్ ఖమ్మం, జనవరి 28:

జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ల ను బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌లో సిసి ఆర్‌బి కింద పనిచేస్తున్న యస్‌కె శంకర్‌ను కల్లూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలి జరిగింది కల్లూరు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పి. రఘును వేకెన్సీ రిజర్వులో ఉంచారు. రఘునాథపాలెం ఎస్ఐ గా పనిచేస్తున్న బి. కొండల్‌రావుకు తల్లాడ బదిలీ అయ్యింది. తల్లాడ ఎస్ఐ పి.సురేష్ ను విఆర్ ఖమ్మం కు స్థానచలనం కలిగింది. ఖమ్మం వన్‌టౌన్ ఎస్ఐ కె. వెంకటేష్ ను వి.యం.బంజర స్టేషన్‌కు బదిలి చేశారు. వి.యం.బంజర ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న గుగులోతు సూరజ్ ఖమ్మం విఆర్ బదిలి చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఆయా పోలీస్‌స్టేషనలలో విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐలు తక్షణమే రిపోర్టు చేయాలని ఉన్నత అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సూర్యాపేట అవిశ్వాస తీర్మానంలో కౌన్సిలర్ల మధ్య ఘర్షణ

**-హ్యాండిచ్చిన కౌన్సిలర్ ఇంటి ముందు ఆందోళన చేసిన అసమ్మతి కౌన్సిలర్లు**

**-ఆందోళన చేస్తున్న కౌన్సిలర్లపై చైర్ పర్సన్, బిఆర్ఎస్ నాయకుల దాడి**

**-బొందపెడుతా అంటూ కౌన్సిలర్లకు చైర్‌పర్సన్ వార్నింగ్**

**-నేడు సూర్యాపేటలో ఆందోళనకు పిలుపునిచ్చిన కౌన్సిలర్లు**



ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట

సూర్యాపేట మున్సిపాలిటీ అవిశ్వాసం రెండువర్గాల కౌన్సిలర్ల మధ్య చిచ్చు పెట్టింది. అవిశ్వాసం వీగిపోవడంతో అసమ్మత్తి కౌన్సిలర్లు ఆందోళకు దిగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. అవిశ్వాసంలో నెగ్గలంటే 48మంది కౌన్సిలర్లు ఉన్న సూర్యాపేట మున్సిపాలిటీలో 32మంది కౌన్సిలర్ల మద్దతు ఉండాల్సి ఉండడంతో బిఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్,బిజేపి,బిఎస్పీ పార్టీల కౌన్సిలర్లతో మొత్తం 32మంది కౌన్సిలర్ల మద్దతుతో సూర్యాపేట చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టారు. ఇందులో చివరి నిమిషంలో బిఎస్పీకి చెందిన 45వవార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ హ్యాండివ్వడంతో అవిశ్వాసం వీగింది. దీనితో అవిశ్వాసం వీగిపోవడానికి 45వ వార్డ్ కౌన్సిలర్ కారణమంటూ కౌన్సిలర్ పావని కృపాకర్ ఇంటి ముందు 31మంది కౌన్సిలర్లు ఆందోళనకు దిగారు. ఇంటిలో దుమ్మెత్తి పోసి కోడుగుడ్లతో ఇంటిపై దాడికి దిగారు. పొత్తు ధర్మం పాటించకుండా అన్యాయం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవిశ్వాస తీర్మానంపై సంతకం పెట్టి అమ్ముడు



పోయారంటూ మండిపడ్డారు.ఎన్నికల ముందు మాజీ మంత్రిని తిట్టి బయటకు వచ్చిన పావని కృపాకర్ రూ.50లక్షలకు అమ్ముడుపోయి అందరి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారని విమర్శించారు. దళిత మహిళకు ఛైర్మన్ పీఠంపై కూర్చోబెట్టి డమ్మీ ఛైర్మన్ చేశారని, వార్డులలో అభివృద్ధి కోసం ఫండ్స్ అడిగితే పట్టించుకునే పరిస్తితి లేదని వాపోయారు. ఇలాంటి ఛైర్మన్ ప్రజా సమస్యలను పరిష్కరించదన్న నిర్ణయంతో అన్నీ పార్టీల కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాసం పెట్టినట్లు తెలిపారు. కానీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రలోభలతో అవిశ్వాసం వీగేలా చేశారని ఆరోపించారు.

**చైర్‌పర్సన్ రాకతో ఉద్రిక్తత...**

31మంది కౌన్సిలర్లు ఇంటి ముందు ఆందోళన చేస్తున్న సమయంలో పావని కృపాకర్ అక్కడకు చేరుకోవడంతో ఉద్రుక్తత నెలకొంది. పావని కృపాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఇంటి లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నం చేయడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు కౌన్సిలర్లను అడ్డుకున్నారు. దీనితో బయటకు రావాలంటు ఇంటి ముందు బైటాయించారు. ఈ క్రమంలో పావని కృపాకర్‌కు మద్దతుగా అక్కడకు చేరుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర తో పాటు బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లతో వాగ్వాదానికి దిగారు. దీనితో అసమ్మతి కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో చైర్ పర్సన్ అన్నపూర్ణ, ఆమె అనుచరులు 31వ వార్డ్ కౌన్సిలర్ కొండపల్లి నిఖిలరెడ్డిపై దాడికి దిగడంతో ఆమె తలకు గాయాలయ్యాయి. అంతేకాకుండా కౌన్సిలర్లను బొంద పెడుతా అంటూ వార్నింగ్ ఇవ్వడంతో ఒక్కసారిగా అసమ్మతి కౌన్సిలర్లు చైర్ పర్సన్‌పై ఎదురుదాడికి దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చైర్ పర్సన్ క్షమాపనలు చెప్పాలంటూ రెండు వర్గాలు దాడికి దిగడంతో పోలీసులు అక్కడకు చేరుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పి అక్కడి నుండి పంపించారు.

**రెండు వర్గాల కౌన్సిలర్ల ఫిర్యాదు...**

రెండు వర్గాల కౌన్సిలర్ల మధ్య వివాదం తలెత్తడంతో ఇరు వర్గాల కౌన్సిలర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటిపై దాడి చేశారని కౌన్సిలర్ పావని కృపాకర్ ఫిర్యాదు చేయగా చైర్ పర్సన్ దాడి చేశారని అసమ్మతి వర్గం కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులపై, చైర్‌పర్సన్‌పై ఫిర్యాదు చేశారు. దాడిలో గాయపడిన నిఖిలను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆసుపత్రిలో పరామర్శించారు.

**ఛైర్మన్ పదవి ఇవ్వనందుకే అవిశ్వాస తీర్మానం ఓటింగ్‌లోపాల్గొనలేదు : గండూరి పావని కృపాకర్**

అగ్రవర్ణాలకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వడం ఇష్టం లేకనే తనకు ఛైర్మన్ పదవి ఇవ్వమని అడిగామాని అందుకు నిరాకరించడంతోనే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వలేదని గండూరి పావని కృపాకర్ అన్నారు. బహుజనులకు మద్దతు ఇవ్వడానికే బిఎస్పిలో చేరామని, ఏనాడు డబ్బుకు ఆశపడలేదని తెలిపారు. తమ ఇంటిపై దాడి అమానుష చర్యగా అభివర్ణించారు. తమ ఇంటిపై దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. త్వరలో బిఎస్పి నుండి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరతామన్నారు.

## నేరాలు-దారుణాలు

### మున్నూరుకాపు సంఘం నేత సీతారామయ్య మృతి

నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామంకు చెందిన మున్నూరుకాపు సంఘం నాయకుడు కందికొండ సీతారామయ్య (80) ఆదివారం ఉదయం అస్వస్థతతో మృతి చెందారు. మృతుడు సీతారామయ్యకు కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకుడు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పలువురు మున్నూరుకాపు సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు జర్నలిస్టులు మృతుడు కందికొండ సీతారామయ్య భౌతికాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు సీతారామయ్య కుటుంబ సభ్యులకు వారు తమ సంతాపం తెలిపారు.

### ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కారేపల్లి,జనవరి 28, ప్రభాతవార్త :



కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన అన్నారపు శ్రీను (50) కూలి పనులు చేస్తుంటాడు. అయితే శ్రీనుకు భార్య పద్మకు గత 4సవత్సరాలుగా మనస్పర్ధలు రావడంతో ఒకే ఇంట్లోనే వేర్వేరు గదుల్లో నివసిస్తున్నారు. మనస్పర్ధలు కారణంగా శ్రీను మనోవేదనతో మద్యానికి బానిసయ్యాడు. వీరి కుమార్తెకు పెళ్ళి కాగా, కుమారుడు కిరణ్‌కుమార్ తల్లాడలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో శ్రీను మనస్థాపంతో జీవితం మీద విరక్తి చెంది శనివారం రాత్రి సుమారు 9:20నిమిషాల సమయంలో వరండాలో ఉన్న రేకులషెడ్డు పై ఇనపపైపుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని, సృహకోల్పోయి వేలాడుతూ ఉన్నాడు. గదిలో నుండి పెద్ద శబ్దం రాదా భార్య వచ్చి చూసేసరికి శ్రీను ఉరివేసుకొని ఉన్నాడు. భార్య విషం చుట్టుపక్కల వారికి తెలుపగా, వారు వచ్చి, క్రిందికి దించి చూడగా, అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుమారుడు కిరణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

### మాజీ మంత్రి రాంరెడ్డిని కలిసిన రూరల్ ఎస్ఐ

ప్రభాతవార్త ప్రతినిధి సూర్యాపేట



సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్.

### ఆటో బోల్తా: ఒకరి మృతి

డిండి, జనవరి 28,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెంది పలువురు గాయపడిన సంఘటన డిండి మండలంలోని టి.గౌరారం మూలమలుపు వద్ద జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన పోలీసులు,స్థానికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని జాల్‌తండాకు చెందిన కూలీలు మిరపతోటలో మిరపపంటను ఏరడానికి దాదాపు 15 మంది కూలీలు ఆటోలో వెళ్లారు. తిరిగి సాయంత్రం శాంతిగూడెం నుంచి ఇంటికి వెళ్తుండగా డిండి-దేవరకొండ రోడ్డులోని టిగౌరారం తంబల్లబండ వద్దకు చేరుకునేసరికి ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడింది. దీంతో అందులోవున్న రాత్లావత్ ముత్యాలి(48) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, మిగతా వారు గాయపడగా వారిని దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.




## తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభించాలి

### -సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తునికాకు టెండర్లను పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల సీపీయం పార్టీ కమిటీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ములకపాడు గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అన్నవరపు కనకయ్య పాల్గొని మాట్లాడుతూ .. తునికాకు సేకరణ అనేది ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు రెండవ పంట వంటిదని, తునికాకు సేకరణ చేసి ఎంతో మంది తునికాకు కార్మికులు బ్రతుకుతుంటారని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తునికాకు ప్రూనింగ్ పనులకు, సేకరణకు టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని, 2016 నుండి 2021 వరకు పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను కూడా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు రాని ఆదివాసీలకు పట్టాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మర్మం సమ్మక్క, యలమంచి శ్రీనుబాబు, ఎం.డీ.మహ్మద్‌బేగ్, సోడి రాంబాబు, సరియం ప్రసాద్, కొమురం చంటి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన భద్రాద్రిలో అసాంఘిక శక్తుల అరాచకాలను అరికట్టాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా భద్రాచలం పట్టణంలో ఒక రెస్టారెంట్ లీజు విషయంలో నెలకొని ఉన్న పరిస్థితులు భద్రాచలం ప్రశాంతత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నదని, ఇరు వర్గాల మధ్య వచ్చిన స్థలం లీజు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సీపీఎం హితవు పలికింది. ఈ వివాదాన్ని ఆసరా చేసుకొని కొద్దిమంది అసాంఘిక శక్తులు బెదిరింపులకు పాల్పడడం మంచి సంస్కృతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఒక హోటల్ లీజు విషయంలో జరిగిన పరిణామాలను గమనిస్తుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన సమస్యలను కొంతమంది వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతూ సమస్యను జటిలంజేసి చట్టాల పేరుతో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది భద్రాచలం పట్టణ శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి సంఘటనలు భద్రాచలం పట్టణంలో రోజురోజుకి పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లీజు వివాదంలో పట్టణ హోటల్ అసోసియేషన్ సభ్యుల మధ్య అనైక్యత రావడం సరైనది కాదని ఆయన అన్నారు. పట్టణంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పట్టణ ప్రముఖులు ఇలాంటి విషయాల్లో సమన్వయం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



# ఆవిష్కరణల వేదిక ఐఎస్ఎఫ్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల శ్రీనిధి రెసిడెన్సీలో ఆదివారం ఉదయం ఇంటర్నేషనల్ స్టార్ట్ అప్ ఫౌండేషన్ (ఐఎస్ఎఫ్) సభ్యుల సమావేశం జరిగింది. భారతదేశంలోని రూరల్ ఏరియాల్లో ఎన్నో నూతన ఆవిష్కరణలు వస్తున్న తరుణంలో గత కొన్ని సంవత్సరాలుగా స్టార్ అప్‌లను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో శేషాద్రి వంగల వేణుమాధవ్‌ల తోడ్పాటుతో భద్రాచలం వేదికగా నిధి రెసిడెన్సీలో సమావేశమయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయగా శ్రీమాన్ కోటి రామస్వరూప్, శ్రీమాన్ స్థలశాయిల నేతృత్వంలో వివిధ దేశాల నుండి వచ్చిన ఐఎస్ఎఫ్ సభ్యులకు శ్రీసీతారాముల ప్రాశస్త్యాన్ని వివరించి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా జే.ఏ.చౌదరి మాట్లాడుతూ .. ఐఎస్ఎఫ్ అరకు కాఫీ స్థాపన, దాని సక్సెస్ స్టోరీని ఆ సంస్థ సీఈవో రాంకుమార్ వర్మ నివేదించడం అందరికి ఆకట్టుకుంది. రానున్న కాలంలో



కార్యాచరణ గురించి వీరు అందిస్తున్న సేవల గురించి రానున్న కాలంలో చేయబోయే కార్యక్రమ వివరాలను అందించారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన డా.గోరేపాటి రోహిత్, వివేక్‌ల వద్ద ఉన్న ఒక నూతన స్టార్ట్ అప్‌ను ఇక్కడ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఐఎస్ఎఫ్ కీలక సభ్యులు మహేష్, సత్యేంద్ర పేర్కొనగా గ్రామీణ నేపథ్యంలో నేటివ్ రూరల్ స్టార్ట్ అప్స్ కోసం ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు మహిళా ప్రతినిధులు సునీత, నాగజ్యోతి, మంజుల తెలియజేశారు. ఈ వేదిక పేరుతో భద్రాచలం రావడం ఎంతో పవిత్రం, మరెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని బెల్జియం, జర్మనీ, సింగపూర్, నెథర్లాండ్స్, యూకే నుండి వచ్చిన ఎన్ఆర్ఐ సభ్యులు పేర్కొన్నారు.

## ముగిసిన నిర్విరామ భక్తి గీతాల స్వరార్చన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



ఏఎన్ఎస్ 24 టీవీ వేల గొంతుకల వేదిక ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ కొరకై ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 108 మంది గాయనీ గాయకులచే 12 గంటలు నిర్విరామ భక్తి గీతాలు స్వరార్చన కార్యక్రమం గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం నృసింహ సేవా వాహిని భద్రాచలం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ అశోక్ కుమార్, సీఏఎన్‌హెచ్ 24 టీవీ, డాక్టర్ ఎస్ఎస్ఆర్కే అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుమాండ్ల నాగరాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఏఎన్ఎస్ 24 టీవీ వనపర్తి పద్మావతి, పోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా ముఖ్యఅతిధులుగా ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, ప్రముఖ కవయిత్రి, చిట్టినేని లలిత, టీడీపీ నాయకులు అజీమ్, ప్రముఖ న్యాయవాది తిరుమలరావు గాయకులను శాలువాలతో సత్కరించారు.

## భద్రాద్రి కళాభారతి నాటకోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 4,5,6వ తేదీల్లో భద్రాద్రి కళాభారతి అంతరాష్ట్ర తెలుగు నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం గుప్త కన్వెన్షన్ హాల్ నందు భద్రాద్రి కళాభారతి నాటకోత్స వాల బ్రోచరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భద్రాద్రి కళాభారతి నిర్వాహకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి, జనవరి 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 2004..05 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశమై పూర్వ విద్యార్థుల సమ్మేళనంను నిర్వహించుకున్నారు. గురువులు రహిమాన్, చింతామణి, మంగతాయారు, సాంబయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, బిక్షపతి,రామకృష్ణ,నారాయణ విద్యార్థులు సిబ బొమ్మెర బాలకృష్ణ, అశోక్, సురేష్, అనిత,స్వప్న,విమల పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన వీరపురం నర్సమ్మ కుమారుడు యాకయ్య ఇటీవల మృతి చెందటంతో భాధిత కుటుంబాన్ని ఆదివారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు,ఉప సర్పంచ్ కాసం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటీసి పెరుమాండ్ల సుమలత మురళితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శ్రీనివాస్‌నర్సమ్మ కుటుంబానికి 50కేజీల బియ్యంతోపాటు నగదును అందచేశారు. బాబురావు,రాగయ్య, చీకటి జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీని సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.కమిటీ గౌరవ అధ్యక్షులు సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి,కమిటీ చైర్మెన్‌గా గుండు రమేష్,కార్యదర్శిగా చెడుపాక వెంకన్న,కోశాధికారిగా నాయిని మల్లయ్య,కార్యవర్గ సభ్యులుగా బత్తిని యాదగిరి,బైరు పటేల్ రవి,దాసరి రాజయ్య,వైదుగుల కుమార్‌రెడ్డి,ఉదుత కొమురమల్లు,గుండ్ల సుధాకర్,ముత్యాల సంపత్,పోలోజు ఈశ్వర చారి.నిడిగంటి చంద్రమౌళి,భూక్య బాలాజీ,మిత్తింటి బాలకృష్ణ,వరిపెల్లి ఉప్పలయ్య,మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్,బైరు భద్రయ్య,మద్దెల సుధాకర్,బొమ్మెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లలో పని చేస్తున్న ఎస్ఐలను బదిలీ చేస్తూ ఆదివారం పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట విఆర్‌లో ఉన్న ఎన్. బాలునాయక్‌ను సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. డిఐజి జోన్ - 5 యాదాద్రిలో ఉన్న పి. వెంకటరెడ్డిని చివ్వెంల పోలీస్ స్టేషన్‌కు, సూర్యాపేట వన్‌టౌన్‌లో పనిచేస్తున్న మహేంద్రనాథ్‌ను అర్వపల్లి పోలీస్ స్టేషన్‌కు, సూర్యాపేట డిఎస్‌బిలో ఉన్న పి. మధును మద్దిరాల పోలీస్ స్టేషన్‌కు నల్లగొండ డిఎస్‌బిలో ఉన్న కె. సత్యనారాయణను తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు నడిగూడెం ఎస్ఐగా పనిచేస్తున్న ఎం. ఏడుకొండలును తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు నాగారం ఎస్ఐగా పనిచేస్తున్న వై. సైదులును ఆత్మకూరు(ఎస్) పోలీస్ స్టేషన్‌కు సూర్యాపేట వన్‌టౌన్ ఎస్ఐగా పి. రవీందర్‌ను పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అదే విధంగా సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఆర్. సాయిరాంను డిఎస్‌బి సూర్యాపేటకు చివ్వెంల ఎస్ఐ పి. విష్ణుమూర్తిని డిఎస్‌బి సూర్యాపేట, అర్వపల్లి ఎస్ఐ బి. అంజిరెడ్డిని విఆర్ సూర్యాపేట, తిరుమలగిరి ఎస్ఐ వై. ప్రసాద్‌ను విఆర్ సూర్యాపేట, ఆత్మకూరు(ఎస్) ఎస్ఐ కె. వెంకటరెడ్డిని విఆర్ సూర్యాపేట, పెన్‌పహాడ్ ఎస్ఐ ఎన్. వెంకన్నను సిసిఎస్ సూర్యాపేట కోదాడ రూరల్ ఎస్ఐ బి. సాయిప్రశాంత్‌ను సిసిఎస్ సూర్యాపేటకు, తుంగతుర్తి ఎస్ఐ బి. ప్రవీణ్‌కుమార్‌ను సూర్యాపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు బీబీనగర్‌లో పర్యటించనున్న మంత్రి కోమటిరెడ్డి

బీబీనగర్, జనవరి 28 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం మహాదేవపురం, గూడూరు, కొండమడుగు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు గడ్డం బాల్‌రెడ్డి, కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు దండెం అనిత ప్రభాకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు మహాదేవపురంలో, 12.30లకు గూడూరులో, కొండమడుగు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండ రాంతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## వార్త కథనానికి స్పందించిన తహసిల్దార్



### అధికారులను ఫీల్డ్ ఎంక్వైరీకి పంపిన ఎమ్మార్వో శంషుద్దీన్

### అక్రమ రోడ్డు నిర్మాణాన్ని జెసిబితో గాతులు

### ప్రభుత్వ భూములు అక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**చింతపల్లి ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటంపేట(తీదేడు) గ్రామ శివారులో రాజ్యనాయక్ తండా నుండి తిరుమలాపురం వెళ్లే దారిలో శ్రీ వెంకటేశ్వర కాటన్ మిల్లు ఎదురుగా ఉన్న 389 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములలో కొందరు అక్రమంగా నిర్మించిన రోడ్డుపై ఈనెల 26న "ప్రభుత్వ భూములు హాంఫట్...!" అనే శీర్షికతో ప్రభాత వార్త అందించిన కథనానికి చింతపల్లి ఎమ్మార్వో శంషుద్దీన్ స్పందించారు. శనివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదయ్యతో ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి, ఆదివారం రెవెన్యూ సిబ్బందితో జేసీబీ ద్వారా ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన రోడ్డుకు గాతులు తీశారు. రెవెన్యూ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తామని ఎమ్మార్వో తెలిపారు. ప్రభుత్వ భూములకు ఆక్రమించుకుంటే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు
- లింగగిరి చెరువుకు లిఫ్ట్ ఏర్పాటు చేయిస్తా
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 28 ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులమయంగా మారిందని, మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని రూ.6లక్షల 70వేల కోట్లు అప్పుల పాలు చేశారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతోపాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య భీమా కింద వైద్య ఖర్చులకు రూ.10లక్షలు అందించే కార్య క్రమం చేపట్టామన్నారు. త్వరలోనే రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. లింగగిరి గ్రామసర్పంచ్ ఎంపిటిసిలు కోరిన విధంగా అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి రూ.30లక్షలు, హిందు స్మశానవాటికకు రూ.5లక్షలు, ముస్లిం స్మశానవాటికకు రూ.5లక్షలు తక్షణమే ఎన్ఆర్ఈజిఎస్ నిధులనుండి మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. లింగగిరితోపాటు శ్రీనివాసపురం, లక్కవరం గ్రామరైతులు సాగు చేసుకుం టున్న పొలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించిన లింగగిరి చెరువుకు నూతన ఎత్తిపోతలపథకం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశిం చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెలిచి దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. అనంతరం లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపిడిఓ లావణ్య, గ్రామ సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్,ఎంపిటిసిలు వల్లభనేని విజయలక్ష్మి, ముడెం గోపిరెడ్డి, కాశమ్మ, మచ్చ వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, నిజాముద్దీన్, దొంతగాని శ్రీనివాస్, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రి, కుంట

# కెనాల్ వద్ద జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యులెవరు?



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో శనివారం కెనాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎలగల అరవింద్ అభం శుభం ఎరుగని 20 సంవత్సరాల యువకుడు చనిపోవడంతో ఇంట్లో చేతికొచ్చిన కొడుకు మరణించాడని తల్లిదండ్రులు విలపిస్తున్న బాధను చూసి గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో రెండుసార్లు రెండు లారీలు అదుపుతప్పి కెనాల్‌లో పడిపోయాయి. మూడు, నాలుగు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కాలువలో పడిపోయారు. గతంలో ఒకరు మరణించగా ముగ్గురు నాలుగురికి తీవ్ర గాయాలు ఉన్నాయి. ఈ ప్రమాదాలకు బాధ్యులెవరు, సరియైన ప్లాన్ ఇవ్వకుండా బ్రిడ్జిని నిర్మాణం చేసిన ఇంజనీర్లదా, నిర్మాణం ఎలా ఉన్న పని పూర్తయితే చాలు అనే కాంట్రాక్టర్‌దా, రోడ్డు గమనాన్ని నిర్దేశించే బోర్డులు అమర్చకపోవడం ఆర్ అండ్ బి శాఖ అధికారులదా, ఇది ప్రమాద మలుపులో మితిమీరిన వేగంతో ముందుచూపు లేకుండా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులదా, ప్రజలు శ్రేయస్సును పరిశీలన చేసి పర్యవేక్షణ చేయని అధికారులదా, ప్రజాప్రతినిధులదా, ప్రమాదం అంచున ప్రయాణం చేస్తూ పట్టినట్లుగా వ్యవహరిస్తున్న ప్రజలదా, బాధ్యతారహితంగా పిల్లలను పెంచిన తల్లిదండ్రులదా, అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ నెమరు వేసుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా తుర్కపల్లి, వాసాలమర్రి రెండు గ్రామాల మధ్య నేషనల్ హైవే 161 రోడ్డుపై రోజు వేలకొద్దీ వాహనాలు నాగాపూర్ టు విజయవాడ వైపు వెళ్తుంటాయి. ఇట్టి కల్వర్టుపై గోడ ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి సూచిక బోర్డులు పెట్టకపోవడంతో చాలా ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా ప్రభుత్వమైనా, ప్రజాప్రతినిధులైన త్వరగా స్పందించి చర్యలు తీసుకొని భవిష్యత్తులో ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు.



# లావాణి పట్టా భూములు అన్యాక్రాంతం..

### కొనుగోలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన రైతులు



**చింతపల్లి ప్రభాతవార్త:** చింతపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో 11 సర్వే నెంబర్‌లోని సుమారు 19 ఎకరాల లావాణి పట్టా భూములలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు 3 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మా భూములలోకి వెళ్ళకుండా కడిలు నాటుతున్నారని తిరుమలాపురం గ్రామానికి చెందిన రైతులు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అప్పట్లో మా గ్రామంలని కొందరు రైతులకు సాగు చేసుకొని జీవనం సాగించుకోవాలని లావాణి పట్టాలను అందజేసిందని, అందరం ఒకే ఊరు ఒకటే కులస్తులం కావడంతో మా పొలాలలోకి దారి లేకున్నా ఒకరి పొలంలో నుండి ఒకరం వస్తుపోతు ఉన్నాం, అయితే ఇట్టి సర్వే నెంబర్‌లో 3 ఎరాలు పట్టా కలిగిన ఒక రైతు ఒక ప్రైవేట్ వ్యక్తికి బాండ్ పేపర్‌పై ఆ పొలాన్ని అమ్ముకానికి పెట్టాడు. ఆ వ్యక్తులు ఆ భూమిని సర్వే చేయకుండా ఫినిషింగ్ కడిలు నాటడంతో మా పోలల్లోకి వెళ్లడానికి దారి లేదని, మా భూములు హెచ్చుతగ్గులు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా లావాణి పట్టా భూములు క్రయ విక్రయలు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మా పొలాలలోకి బాట మార్గాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. జోగు రాములమ్మ, గార్లపాటి రాములు, శెట్టిపల్లి ఇద్దయ్య, ఆకారపు దశరథ, గార్లపాటి నాగరాజు, శెట్టిపల్లి వెంకటయ్య, మరికొందరు రైతులు ఉన్నారు.




## బీజేపీ కార్యకర్తల సమ్మేళన కార్యక్రమం

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 28 - ప్రభాతవార్త:*





మండలంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన అయోధ్య బాలరాముని అక్షితలను విజయవంతంగా పంపిణీచేసిన కార్యకర్తల సమ్మేళన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, గడిదేశి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, జనవరి 28 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వరనయంలో నూతన గ్రామ కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా మాదాసు భిక్షపతి, గౌరవ అధ్యక్షులుగా కొయ్యడ శ్రీనివాస్, ముక్కెర విద్యాసాగర్, కత్తుల సాయిరెడ్డిలను ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నమ్మకంతో నిర్వహిస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రారెడ్డి, పోషయ్య, లూకా, చంద్రయ్య, సత్తయ్య, యండి.యాకూబ్, పార్థి, బైకాని బాలరాజు, ముక్కెర ఐలయ్య, చిన్న ముత్తియాదయ్య, ఎర్రోజుభిక్షపతి, దామోదర్, ప్రభాకర్, భూపాల్, మల్లేశం, వనరాజు, ఐలయ్య, సంతోష్, సదానందం, రాజు, ప్రేమ్‌కుమార్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసర్పంచ్, వార్డుసభ్యులకు ఘనసన్మానం

*రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :*

మండలంలోని వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, గ్రామ వార్డుసభ్యులను గ్రామానికి చెందిన యువకులు మారపాక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్, వార్డుసభ్యుల పదవీకాలం ఐదుసంవత్సరాలు ఈనెలలో ముగుస్తుండడంతో ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కరోనా సమయంలో వైరస్ సోకిన వారికి అదేవిధంగా మృతిచెందిన వారికి దగ్గరుండి సేవలందించిన సర్పంచ్ మల్లేశ్ సేవలపట్ల పలువురు అభినందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ప్రతీ ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామస్థాయి అధికారులు, అంగన్‌వాడీలు,ఆ శ, వీవోఏ, ఏఎన్ఎం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యుల సహకారం ఎంతో ఉందన్నారు. అభివృద్ధిలోసహకారం అందించిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ, వార్డుసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలేరుపై తేనెటీగల దాడి

*రఘునాథపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :*

ఓ వ్యక్తివద్ద పాలేరుగా పనిచేస్తున్న వ్యక్తిపై తేనెటీగలు దాడిచేసిన సంఘటన మండలకేంద్రంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఖిలాషాపురం గ్రామానికిచెందిన కొత్తపల్లి గట్టయ్య రఘునాథపల్లి గ్రామానికి చెందిన కావటి యాదగిరి వద్ద కొంతకాలంగా గొర్రెలను కాస్తూ పాలేరుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో కావటి యాదగిరికి చెందిన నాలుగు గొర్రెలుతప్పిపోగా వాటిని ఆదివారం ఉదయం గట్టయ్య వెతికే క్రమంలో రఘునాథపల్లి గ్రామ శివారు కంచనపల్లి రోడ్డువైపుగల వాయినాల కుమారస్వామి వ్యవసాయ బావివద్దకు చేరుకోగానే అకస్మాత్తుగా వచ్చిన తేనెటీగలు ఒక్కసారిగా గట్టయ్యపై దాడిచేయడంతో అతను దిక్కుతోచని స్థితిలో యజమాని కావటి యాదగిరికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే 108కు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న యాదగిరి స్థానికుల సహాయంలో మంటలను రాజేసి తేనెటీగల వైపు వెళ్లగా తేనెటీగలు యాదగిరిపై కూడా దాడిచేసాయని, దీంతో అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు, 108 అంబులెన్స్ అక్కడికి చేరుకుని తేనెటీగల దాడికి గురై చెట్లపొదల్లో డిపోయిన గట్టయ్యను యాదగిరిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు వారికి ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

## నవాబుపేటలో అభివృద్ధి పనుల ప్రారంభం

*లింగాలఘణపురం, జనవరి 28 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో మండల పరిషత్ (ఎంపీటీసీ) నిధుల నుంచి బీసీ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలో సుమారు రూ.5.70లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు, బోర్ మోటారు పనులను ఆదివారం ప్రారంభించినట్లు గ్రామసర్పంచ్ బూడిద జయ రాజేశ్వరి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ వర్కింకమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఎంపీటీసీ తీగల సిద్ధుగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంపె కుమార్, పాక్స్ డైరెక్టర్ గోనుల శ్రీనివాస్, బూడిద రాజు, కోతి నరేందరన, వార్డుసభ్యులు చింతల వెంకన్న, చంద్రమౌళి, కృష్ణ, రాములు, తీగల రవికుమార్, తోట మల్లేశ్, బూడిద రమేష్ పాల్గొన్నారు.

# పదో తరగతి పద్ధతిగా చదివితే... భవిష్యత్తు పదిలం

- 'పది'లో అందరూ ఉత్తీర్ణులు కావడం సులువే
- విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిన హెచ్ఎం
- తన పాఠశాలలో అమలుచేస్తూ అందరికీ ఆదర్శం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 28 - ప్రభాతవార్త:*

జీవితంలో అవకాశం ఒక్కసారే వస్తుంది... ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్నవాడే గొప్పస్థానంలో నిలుస్తాడు అన్న మాటను విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠశాలస్థాయిలోనే నేర్పిస్తే తన జీవితంలో తప్పటడుగు వేయడు... పాఠశాలలో క్రమశిక్షణతో నేర్చుకున్న చదువే వారికి జీవితంలో గౌరవ మర్యాదలు తెచ్చిపెడుతుంది... 'విద్యలేనివాడు - వింతపశువు... ఇల్లాలి చదువు - ఇంటికి వెలుగు...' అనే శ్లోగన్స్ మనం వినే ఉంటాం... చదువు విలువను తెలియజేస్తూ మనం పాఠశాల స్థాయిలో ఉన్నప్పుడు బడిబాట కార్యక్రమంలో మనం కూడా చెప్పిన వారమే... అయితే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒక క్రమపద్ధతిలో ప్రణాళికా బద్ధంగా విద్యనందిస్తే వారు కూడా అద్భుతాలు చేసి చూపిస్తారంటూ అంటున్నారు రామవరం ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రభుదయాళ్ సార్... పాఠశాల విద్య నుంచి కళాశాల విద్యలో అడుగు పెట్టాలంటే పునాది పదవ తరగతి... పదవ తరగతిని పద్ధతిగా చదివితే భవిష్యత్ పదిలం అంటూ చెప్తున్నారు ప్రభుత్వ ఉన్నత ప్రధానోపాధ్యాయులు... తన మేధస్సునంతా ఉపయోగించి... పదవ తరగతి విద్యార్థులు ఎలా చదవాలి... వారికి నిర్దిష్ట ప్రణాళిక ఎలా ఉంటే బాగుంటుంది... అసలు పదిలో ఫెయిల్యూర్ అనేది లేకుండా ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు పాసయ్యేలా ఆయన ఒక ప్రణాళికను రూపొందించారు..దాని ప్రకారమే ఆయన తాను పనిచేస్తున్న పాఠశాలలో అమలు చేస్తూ మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రస్తుతం విద్యావిధానం (10+2+3)లో పదవ తరగతి ఎంతో కీలకమైంది... పాఠశాల స్థాయి విద్యార్థి దశలో మొదటిసారి రాసే పబ్లిక్ పరీక్షలు ఇవే... దేనికైనా మొదట పరిశీలించేది పదవ తరగతి సర్టిఫికెట్. అంతే కాకుండా, ఈ అర్హతతోనే ఆయా ఉద్యోగాలను సాధించే వీలుంది. విద్యార్థి దశలో కీలకమైన ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు నిర్దిష్ట ప్రణాళికతో పద్ధతి ప్రకారం నిజాయితీగా శ్రమిస్తే చక్కటి ఫలితాలను సాధించవచ్చు. ఈ విద్యా సంవత్సరం (2023-24)నకు ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల నిర్వహణ తేదీలను ప్రకటించింది. మార్చి 18 నుంచి





పరీక్షలు నిర్వహించబడనున్నాయి. రోజూ ఒక సబ్జెక్టు, ఒక పేపరు చొప్పున ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహనం 12.30 గంటల వరకు ఉంటుంది. ఈసారి భౌతికశాస్త్రం, జీవశాస్త్రంలకు విడివిడిగా ఒక్కో రోజు ఉదయం 9.30 గంటలనుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇది శుభపరిణామం. ఈ మేరకు నేటి నుంచి పరీక్షలకు రోజులే ఉన్నాయి. మంచి సమయం ఉంది కావున ఇష్టపడుతూ కష్టపడి చదివితే చక్కని ఫలితాలను సొంతం చేసుకోవచ్చు. పబ్లిక్ పరీక్షల పట్ల అవగాహన కలిగిఉండేందుకు ప్రభుత్వం ఈ సారి గ్రాండ్ టెస్టు, ప్రీ ఫైనల్స్ పరీక్షల నిర్వహణకై తగు ఏర్పాట్లను చేసింది. ఈ చివరి రోజుల్లో విద్యార్థులందరూ రోజూ పాఠశాలకు హాజరవుతూ పరీక్ష నమూనా సబ్జెక్టు ముఖ్యాంశాలు, సందేహాల నివృద్ధి పట్ల శ్రద్ధ వహించాలి. పద్ధతి ప్రకారం చదువుతూ విషయాలను పూర్తిగా అర్థం చేసుకుంటూ అన్వయించుకోవాలి... దినికోసం 3పీ ఫార్ములాను ఉపయోగించాలి...

– విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిన హెచ్ఎం...

1. ప్రస్తుతం నిరంతర మూల్యాంకనం, సీసీఈ అమలులో ఉంది. కావున ప్రశ్నలు నేరుగా అడగరు.. అందుచేత ప్రతీ సబ్జెక్టు విషయాల్ని అవగాహన చేసుకుంటూ అన్వయించుకుంటూ చక్కని విశ్లేషణా సామర్థ్యాలను కలిగి ఉండాలి.

2. సిలబస్, ప్రశ్నాపత్ర శైలి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

3. ప్రశ్నాపత్రంలో ప్రశ్నలు అడిగే విధానంలో మార్పులుంటాయి. దీనికై సబ్జెక్టు విషయాల గురించి స్పష్టత అవసరం

4. ప్రశ్నా పత్ర నమూనా పట్ల పూర్తి అవగాహనతో, మొదట అడుగబడిన ప్రశ్నలను చదివి అర్థం చేసుకొని చక్కగా జవాబులను రాయగలం అనే ప్రశ్నలకు మొదట చక్కని దస్తూరితో స్పష్టంగా రాయాలి. దీంతో ఇంప్రెషన్ ఏర్పడుతుంది.

5. మాదిరి ప్రశ్న పత్రాలను గమనిస్తూ ఏవేని సందేహాలు ఉత్పన్నమవుతే వెంటనే ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకోవాలి.

6. సాధారణంగా ఆంగ్లం, గణితం, భౌతికశాస్త్రాలు కొంత ఇబ్బందిగా కనపడొచ్చు. అయితే ప్రాథమిక అంశాలను సబ్జెక్టు మూలాలను విశ్లేషించుకుంటూ సిద్ధపడితే అవి సులభంగా మారిపోతాయి. పరీక్షలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కావున ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తూ, టీవీలు, సినిమాలు, సెల్‌ఫోన్లు, సీరియల్లు మొదలగు వాటికి స్వస్తి చెప్తూ చదువుపైనే దృష్టి సారించాలి.

– పదవ తరగతి పక్కా ఫలితాలపై కార్యాచరణ

1. విద్యార్థుల అభిరుచి మేర వారి ఉన్నత విద్యాభ్యాసం గురించి మార్గదర్శకం చేయడం.
2. రోజూ పెందలకడనే లేచి చదివేలా చేయడం
3. విద్యార్థులచే డైరీ విద్యా దినచర్య రాయించడం
4. విద్యా సందేహాలను ప్రత్యేకంగా నమోదు చేయడం
5. ప్రతీరోజూ చివరి పిరియడ్ రివ్యూ నిర్వహిస్తూ సందేహాలను నివృత్తి చేయడం
6. ప్రతీ సోమవారం ప్రత్యేక స్లిప్ టెస్టు నిర్వహించడం...
7. విద్యార్థులందరినీ ఉపాధ్యాయులకు 1:2లో దత్తత తీసుకోవడం.
8. తరగతి గదిలో డిక్షనరీ, అట్లాస్ తదితర విద్యాసామాగ్రి అందుబాటులో ఉంచడం.
9. విద్యార్థుల విద్యా అవసరాలను వెంటనే తీర్చడం
10. థీయరీతో పాటు ప్రాక్టీస్ చేయిస్తూ ఉత్తమ ఫలితాలు 9.5 జీపీఏ పైగా సాధిస్తే నగదు ప్రోత్సాహకాలు ప్రకటించడం.

– క్రమశిక్షణతో చదివితే మంచిమార్కులు సాధిస్తారు : ఎం. ప్రభుదయాళ్, హెచ్ఎం, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల

విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివితే పదవ తరగతిలో మంచి మార్కులు సాధించవడం సులువే. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిర్దిష్ట ప్రణాళికతో చదివితే 9.5 జీపీఏ గ్రేడ్ పాయింట్లు సాధించడమే కష్టమేమీ కాదు. ఎవరి భవిష్యత్తుకు వారే జవాబుదారులనే సత్యాన్ని గ్రహించాలి. విజ్ఞతతో నిజాయతీగా కృషి చేస్తే విజయం మీ సొంతమవుతుంది. లక్ష్యం నెరవేరుతుంది.

# బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పొనిశెట్టి

పాల్వంచ, జనవరి 28 - ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధికార ప్రతినిధిగా మరోసారి పొనిశెట్టి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఇటీవల ప్రకటించిన జిల్లా నూతన కమిటీలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పాల్వంచ పట్టణానికి చెందిన ఆయనకు రెండోసారి ఈ పదవి వరించింది. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నన్ను నమ్మి రెండోసారి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటిసారి ఈ బాధ్యత ఇచ్చినప్పుడు పార్టీ బలోపేతంకు ఎలా కృషి చేశానో అదే విధంగా పార్టీ నిర్మాణంలో చుకుఐన పాత్ర వహిస్తానని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.



**- పొనిశెట్టి నియామకం పట్ల పలువురి హర్షం**

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు రెండోసారి నియమితులు కావడం పట్ల పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, పార్టీ పటిష్టత కోసం, గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్న, పార్టీ అధినాయకత్వం ఏ కార్యక్రమం చేపట్టినా దాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు జరిగేలా చేస్తున్న వారికి ఖచ్చితంగా సముచిత స్థానం ఉంటుందని మరోసారి నిరూపితమైందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకొని ఉన్న వారికి ఎప్పుడూ అన్యాయం జరగదని, పార్టీలో పదవులు అనుభవించి టిక్కెట్ కోసం పార్టీలు మారిన వారిని ఎవరూ నమ్మరని, వారి గతి ఏమైందో అందరికీ తెలుసునని అన్నారు. నిరంతరం పార్టీ కోసం పనిచేసే పొనిశెట్టికి మరోసారి జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్‌కు పలువురు కృతజ్ఞతలు తెలుపుతూ పొనిశెట్టిని అభినందించారు.




# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతలచెర్వు

పాల్వంచ అర్బన్, జనవరి 28 - ప్రభాతవార్త:



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతలచెర్వు శ్రీనివాసరావు నియమితులైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మృధుస్వభావిగా దళిత నాయకుడిగా జిల్లాలో సుధీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా మరోసారి అవకాశం వచ్చిందని ఆయన తెలిపారు. గతంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కో ఆర్డినేటర్‌గా పనిచేసి పేద ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళలకు పెద్ద ఎత్తున ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా, పాల్వంచ పట్టణ అధ్యక్షుడిగా, ఉమ్మడి ఖమనమం జిల్లా పార్టీ అధ్యక్షులుగా పనిచేశారని అన్నారు.

# పాల్వంచ నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న మాస్టర్ చెఫ్ కార్యక్రమం

పాల్వంచ అర్బన్, జనవరి 28 - ప్రభాతవార్త:





స్థానిక నెహ్రూనగర్‌లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ హెచ్ఎం పూరేటి నరసింహా రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగింది. ముఖ్య అతిథిగా ఆస్పత్రుల జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు నాయక్, నారాయణ విద్యాసంస్థల ఖమ్మం ఏజీఎం సంగా వేణుగోపాల్ ఈ ఛాంప్స్ జిల్లా కో ఆరినడనేటర్ వినోదలక్ష్మీలు హాజరయ్యారు. మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు స్వయంగా వారు చేరసిన వంటలతో స్టాల్స్ ఏర్పాటు చేసి విచ్చేసిన అతిథులకు రుచి చూపిస్తూ వాటిలో ఉండే పోషక విలువను వివరించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత, ఉపాధ్యాయులు కలానయణి, జరీనా, స్వప్న, ఉషారాణి, శ్రీలత, మధుమిత, కిరణ్మయి, జాహ్నవి, పీఈటీ పూర్ణిమ పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం

ములకలపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :



మండల పరిధిలోని జగన్నాధ పురం గ్రామంలోని రైతువేదికలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని, కొత్తగూడెం లక్ష్మీదే విపల్లి విజయనర్సింగ్ హోం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీటీసీ సునీత ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు విజయలక్ష్మి, శంకర్‌రావు, రూపలు 120 మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మాతో కలిసి వచ్చినందుకు ఆసుపత్రి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎంపీటీసీ తులసి, క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, డిస్ట్రిక్ట్ వైస్ కోఆర్డినేటర్ షేక్ దస్తగిరి, క్లబ్ సభ్యులు కనకం శరత్‌కుమార్, గ్రామపెద్దలు అడపా నాగేశ్వరరావు, ఎండి.గౌస్, రహీం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్న మహిళా సర్పంచ్‌లు

**- తమ పంచాయతీల అభివృద్ధి కోసం**

**నిరంతరం శ్రమిస్తున్న నారీమణులు**

కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:





పంచాయతీ సర్పంచిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మరింత అభివృద్ధి చేసేందుకు మహిళా సర్పంచ్‌లుగా కష్టపడుతున్నారు. తమ పంచాయతీల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ అందరితో శబాష్ అనిపించుకుంటున్నారు. మునుపెన్నడూ జరగని రీతిలో వారు పదవీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు పారిశుధ్య పనులపై మరింత నజర్ పెట్టారు. పారిశుధ్య పనులు నిరంతరం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ పంచాయతీ సర్పంచ్ బదావత్ అనూష, సంజయ్‌నగర్ సర్పంచ్ భూక్యా పద్మలు తమ పంచాయతీలను మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. మహిళా సర్పంచ్‌ల సత్తా ఏంటో చూపిస్తున్నారు. పంచాయతీలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లతో పాటు సీసీ డ్రైన్లను కూడా ఏర్పాటు చేయించారు. ఈ పంచాయతీలను చూస్తే అద్దంలా మెరిసిపోతున్నాయి. అభివృద్ధి పనులతో పాటు వారు పలు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటున్నారు. తమ సొంత ఖర్చులతో నిరుపేదలు, యాచకులు ఇలా అవసరత ఉన్న వారికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో కూడా తామేమీ తక్కువ కాదన్నట్లుగా పంచాయతీల్లో పలు సేవలు అందించారు.

# ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడికి సన్మానం

కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీ రుద్రంపూర్ ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన ఐఎన్‌టీయూపీసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను ఘనంగా సన్మానించారు. గతంలో రజాక్ కార్మికులపై చూపిన ప్రేమానురాగాలు, కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేసినందుకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్, త్యాగరాజులు రజాక్‌ను నియమించడం జరిగిందని అన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, శంకర్‌బాబు, క్రాంతి, రాధాకృష్ణ, ఉమేష్, దాసరి శ్రీను, ఆనందరావు, నరేష్, ప్రేంకుమార్, కేశవరెడ్డి, వినయ్, సుబ్బరాజు, ఆర్.శ్రీను, సాంబశివరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, రోశయ్య, సమ్మయ్య, ఆబీద్ తదితరులు పాల్గొన్నారు.



# అటవీ ఉద్యోగుల డివిజన్ కమిటీ ఎన్నికలు

కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:



కొత్తగూడెం డివిజన్‌లో ఉద్యోగులు అందరూ కొత్తగూడెం డివిజన్ మీటింగ్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 19వ విడత ఎన్నికలు జరుపుకున్నారు. అత్యక్షుడిగా డివై ఆర్‌వో బి.రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా డి. మదన్‌లాల్ (ఎఫ్‌బీవో), సెక్రటరీగా డి. రాంమూర్తి (ఎఫ్‌బీవో), కార్యనిర్వాహక సెక్రటరీగా వీర్రాజు (ఎఫ్ఎస్‌వో), జాయింట్ సెక్రటరీగా బి. చరణ్ (ఎఫ్‌బీవో), కోశాధికారిగా ఎన్.ప్రసాద్ (ఎఫ్‌బీవో) లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర సెక్రటరీ బి.భాగ్యా నాయక్, జి.రాంసింగ్, తేజావత్ శోభన్‌లు నిర్వహించారు.

# సేవా కార్యక్రమాల్లో ఆర్య సమాజం సేవలు భేష్ : కొత్వాల

పాల్వంచ, జనవరి 28 - ప్రభాతవార్త:





సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఆర్యసమాజం అన్నింటిలో ముందుంటుందని డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలోని ఆశ్రమంలో ఆర్యసమాజం ఆధ్వర్యంలో జాతీయస్థాయి శ్రీమద్భాగవత కంఠస్త పోటీలు నిర్వహించారు. అన్ని వయస్కుల వారు సుమారు 200 మంది పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కొత్వాల గ్రంథాలు బహుకరించారు. ఈ సందర్భంగా కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గంజి యాదగిరి, మురికి ఆంజనేయులు, బాల గంగాధర్, కనకరాజు, రాధిక, సంతోష్, మౌనిక, పద్మజ, రంగమ్మ, విమలాదేవి, చంద్రకళ, రాధ, శరత్, రమేష్, వెంకట్, కిరణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి మార్షల్ ఆర్ట్స్ దోహదం






**- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం క్రీడలను ప్రోత్సహించాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 28 - ప్రభాతవార్త:

ఆత్మరక్షణకు, ఆరోగ్యవంతమైన జీవితం గడపటానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయని సీపీఐ జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. ఇంద్రాల శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉర్దూ ఘర్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రస్థాయి 2024 రిపబ్లిక్ కప్ ఓపెన్ కరాటే క్రీడా పోటీలు ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్‌కు క్రీడలు, సాంస్కృతి రంగాలకు అనాదిగా కొత్తగూడెం పట్టణం వేదికగా నిలుస్తోందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను కనపర్చి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు, తెచ్చిపెట్టిన వారు ఎందరో ఉన్నారన్నారు. ఆధునిక పోకడలు, పాశ్చాత్య సంస్కృతి రంగాలు ఎంతగానో ఉపయోగపడ తాయని, అందుకోసం కరాటే క్రీడల్లో శిక్షణ ఇస్తూ రెండు రాష్ట్రాల స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సురేష్, వాసు, మురుగన్, శేఖర్, నాగేశ్వరరావు, పవన్‌రెడ్డి, పవన్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు గెడ్డాడు నగేష్‌లు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఖమ్మం, ప్రభాతవార్త

వైరా ప్రగతి విద్యాలయంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. 1994-95 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఒక చోట సమావేశమయ్యారు. 30 ఏళ్ల నాటి సంఘటనలను గుర్తు చేసుకుని ఆటపాటలలో మునిగి తేలారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల చైర్మన్ యల్లంపల్లి వెంకటరామ నర్సయ్య, ఆనాటి ఉపాధ్యాయులు జాలాది భద్రయ్య, దామా అజిత వెంకటేశ్వర్లును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జొన్నలగడ్డ మన్మధరావు, బొంతు మాధవరావు, రామకృష్ణ, సునీల్, నాగబాబు, రాయల సురేష్ బషీర్, సీత, మాధురి, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేసేంతవరకు బ్యాంకులకు రుణాలు చెల్లించవద్దు

ములకలపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :

ప్రభుత్వం రైతురుణాలు మాఫీ చేసేంతవరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు చెల్లించవద్దని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ములకలపల్లిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని, రైతులకు చేయడంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్పోరేట్ శక్తులు మనదేశంలో లక్షల కోట్లుఅప్పులు చేసి విదేశాలకు పారిపోయినా వసూలు చేసి జనదన్ ఖాతాల్లో ప్రజల అకౌంట్లలో రూ.15లక్షలు చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం నేటికీ అమలుచేయలేదని మండిపడ్డారు. 2023-2024 సంవత్సరాల్లో రూ.3లక్షల కోట్లు కార్పోరేట్ సంస్థలు అప్పులు మాఫీ చేశారని ఆరోపించారు. రైతు రుణాలు, గేదెలు, గోల్డ్ రుణాలు బ్యాంకు అధికారులు జప్తుల పేరుతో రైతులను వత్తిడి చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎరువులు, పురుగుమందుల ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వం భూసార పరీక్షలు చేసి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. రైతుబంధు నగదు రైతుల ఖాతాల్లో తక్షణమే జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, గోపగాని లక్ష్మినరసయ్య, గొగ్గల ఆదినారాయణ, వర్సా శ్రీరాములు, శ్రీదేవి, గడ్డం వెంకటేశ్వర్లు, కుర్సం ముత్యాలు, భద్రం, బొర్రా జోగయ్య, తేజావత్ జగ్గు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలకు సన్మానం

పాల్వంచ, జనవరి 28 - ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు తెలిపారు. ఆదివారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఆయనకు సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, దారా శ్రీనివాస్, నయ్యర్, మూర్తి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, జోషి, గంధం నరసింహారావు, బాలాజీ, భట్టు మురళి, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, మధు, పులి సత్యనారాయణ, చాంద్‌పాషా, దారా చిరంజీవి, వజ్జాల రాము, సూర్య కిరణ్, ఝుభట్టు ప్రవీణ్, గండు భర్, బోడా భీమా నాయక్, మాలోత్ కోటి, రాము, వీరు నాయక్, దేవా, రవూఫ్, రేగలగడ్డ శ్రీను, వసంతరావు, సాంబశివరావు, శెట్టి కమలాకర్, షబ్బీర్‌లు పాల్గొన్నారు.



## పెద్దమ్మగుడిలో భక్తుల సందడి

పాల్వంచ అర్బన్, జనవరి 28 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం అమ్మవారిని భక్తులు దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో సందడిగా మారింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవాల్సిన భక్తులు ఆదివారం జిల్లా నలుమూలల నుంచి, హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, గౌతంపూర్, సుజాతనగర్, మణుగూరు, భద్రాచలం, బూర్గంపాడు, చంద్రుగొండ, సత్తుపల్లి నుంచి పక్క జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి చీరెలు, ఒడిబియనయం, బోనాలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను సమర్పించుకొని తమను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి రజినికుమారి, దేవస్థాన ధర్మకర్త మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం వెంకటయ్య కుటుంబం

**- సంస్మరణ కార్యక్రమంలో మొక్కలు పంపిణీ**

కొత్తగూడెం, జనవరి 28 - ప్రభాతవార్త:





సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం పరితపిస్తూ అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్న మొక్కల వెంకటయ్య కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, పీసీసీ మెంబర్ జేబీ శౌరి, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ వాసిరెడ్డి రమేష్‌బాబులు పేర్కొన్నారు. ఇటీవల మొక్కల వెంకటయ్యకు పుత్రయోగం జరిగిన సంగతి అందరికీ విధితమే. దాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడారు. రాయి నగేష్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వెంకటయ్య గత 40 సంవత్సరాలుగా సింగరేణి అధికారిగా, అభ్యుదయ వాదిగా, పర్యావరణ వేత్తగా సమాజ హితం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. శోకసంద్రంలో ఉన్నప్పటికీ కుమారుని జ్ఞాపకార్థం మొక్కలను పంచడం అభినందనీయమని అన్నారు. వారి కుటుంబానికి ప్రకృతి ఓదార్పును ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకయ్య, ఆయన సతీమణి లక్ష్మీ, బాలశౌరి, రమేష్‌బాబులు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఉపేందర్‌రావు, కృష్ణచైతన్య, ఇరుకు బాబురావు, రామనాథం, డీపీఆర్‌వో శ్రీనివాసరావు, కవి బల్లెం సామేలు, జేమ్స్ ఎడ్విన్, లగడపాటి రమేష్, రత్నకుమారి, నరసింహారావు, శ్రీనివాస్‌తో పాటు వెంకటయ్య మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది

### వైభవంగా అక్షరాల తోవ 6వ వార్షికోత్సవం
### కథలు, కవితల విజేతలకు పురస్కారాలు

**ఖమ్మం, జనవరి 28, ప్రభాతవార్త :**



సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ "అక్షరాల తోవ" 6వ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కా బజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం "అక్షరాల తోవ" సాహిత్య సంస్థ 6వ వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) ఆవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ... కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. 6ఏళ్ళుగా సాహిత్యంలో విశేష కృషి గావిస్తున్న "అక్షరాల తోవ" నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్‌ను అభినందించారు. అనంతరం 'కథ' విజేతలు బి కళాగోపాల్ (నిజామాబాద్), బీవీ శివప్రసాద్ (విజయవాడ), పొత్తూరి సీతారామరాజు (కాకినాడ) "అక్షరాల తోవ" పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందజేశారు. కంచర్ల శ్రీనివాస్ (ఖమ్మం)కు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. 'కవితా'విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముక రచయిత్రి, పురిమళ్ళ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పురిమళ్ళ సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షుకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం, నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు.






## ఫిబ్రవరి 1 నుంచి సీలింగ్ కార్మికుల సమ్మె

### యూనియన్ అధ్యక్షులు కోలా సాగర్

**ఖమ్మం,జనవరి 28, ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలో సీలింగ్ వర్క్ చేస్తున్న కార్మికులకు, కాంట్రాక్ట్ మేస్త్రీలకు పెరిగిన ధరలకు తగ్గట్లుగా కూలి ధర పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు సమ్మెబాట పడుతున్నట్లు సీలింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కోలా సాగర్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్లో ఉన్న యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... సీలింగ్ వర్క్‌లో ఫీట్‌కు రూ. 18వేలు ఇచ్చే ధరను రూ. 25వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇట్టి సమ్మెకు ఇంటి యజమానులు, బిల్డర్లు సహకరించాలని కోరారు. యూనియన్ గుర్తింపు (ఐడి కార్డు) కలిగిన వర్కర్స్, కాంట్రాక్ట్ మేస్త్రీలతో మాత్రమే సీలింగ్ పనిని అగ్రిమెంట్ చేసుకోవాలని సూచన చేశారు. గుర్తింపు లేని వర్కర్లకు సీలింగ్ పనులు అప్పగించి, ఓటర్లు ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దన్నారు. సీలింగ్ వర్క్ ఏ కారణం చేతనైన నిలిస్తే, సమస్యను యూనియన్ దృష్టికి తెస్తే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. యూనియన్ కార్డు లేని వర్కర్లకు పనులు ఇవ్వోద్దని అన్నారు. ప్రమాదం జరిగిన ఎడల వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండదు. కాబట్టి పని ఇచ్చి ఇబ్బంది పడొద్దని సూచన చేశారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి కోలా సాగర్, గౌరవాధ్యక్షులు ప్రసాద్ మోరియా, నందలాల్, ప్రజాపతి శివకుమార్, కోశాధికారి గుండా శ్రీనివాస్‌రెడ్డి, సమీర్, రామ్, సాజన్ , ప్రియా, రమేష్, దాసరి, శివ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### -కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి: పీడీఎస్‌యు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని, స్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని ఎస్ఆర్ బీజీ ఎన్ఆర్ అటానమస్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు సుమారు 4000 మంది విద్యార్థులు చదువుతున్నారని, కానీ ప్రత్యేకంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు సపరేటు బిల్డింగ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, పీజీకి బిల్డింగులు ఏర్పాటు చేయాలని, అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్, గురుకులాలను సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని వారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాని ఎడల పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని ఈ ప్రభుత్వాలను హెచ్చరికలు జారీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సభ్యులు జి.గోపి, ఆర్‌కే.సాగర్ పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు విశేష స్పందన



**ఖమ్మం,జనవరి 28, ప్రభాతవార్త :**



సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెట్స్ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మందుల వెంకటేశ్వర్లు జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ పోటీలు 8,10,12,14సంవత్సరాల బాల బాలికల విభాగాల్లో పోటీలు జరుగుతాయని, ఈ పోటీలలో అత్యంత ప్రతిభ చూపిన క్రీడాకారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహిజంచే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 157మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు 21మంది అథ్లెట్స్‌తో జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీక్ అహమ్మద్, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర్‌శర్మ, సీఐ నరేష్, ప్రముఖ లాయర్ సునీల్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోచ్ మహమ్మద్ గౌస్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీర రాఘవయ్య, మహిళా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మతీన్, సంఘ కోశాధికారి సుధాకర్, జాతీయ స్థాయి అథ్లేట్ మైథిలి, సంఘ సభ్యులు హలీం, రవి, కృష్ణయ్య, పీఈటీలు రమణ, సైదా, వ ఆము శ్రీను, కృష్ణయ్య, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28**



పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రాడ్యు యేట్స్ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలో గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు మరల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## రాజీవ్ గృహకల్ప ప్లాట్లను అర్హులైన పేదలకు పంచాలి

### -తెలుగుదేశం పార్టీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ప్రభుత్వం మున్నేరు నది ఒడ్డున రాజీవ్ గృహకల్ప పేరుతో నిర్మించిన 32 బ్లాకులలోని 2800 అపార్ట్‌మెంట్ ప్లాట్లను గత పది సంవత్సరాలుగా ప్రజలకు పంచకుండా ఖాళీగా ఉంచటాన్ని తెలుగుదేశం పార్టీ తప్పుపడుతూ అర్హులైన పేదలకు ఉచితంగా పంచాలని డిమాండ్ చేసింది. అనేక ప్రజాకర్షణ పథకాల కొరకు వెంపర్లాడిన గత ప్రభుత్వం, మరేవో పతకాల కొరకు అన్వేషిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం, ప్రజా ధనంతో నిర్మించిన ఇట్టి నివాస గృహాలోను, ఎందుకు పేదలకు పంచలేదో చెప్పాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఇప్పటికైన ఈ ప్రభుత్వం తక్షణమే పేదలకు పంచాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఉపయోగంలోలేక శిథిలావస్తుకు చేరుతన్న ఇట్టి గృహాలను తెలుగుదేశం పార్టీ బృందం పరిశీలించిందని, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చావా రామారావు, నాయకులు పొలదుసు కృష్ణప్రసాద్, పద్మనాభుల నారాయణరావు, కర్లాని అశ్వనీకుమార్, చావా అజయ్, దొడ్డా కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.




# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అశ్వాపురం,జనవరి28,(ప్రభాతవార్త). మండలపరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1975.76బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వవిద్యార్థి మరియు రామచంద్రా డిగ్రీకాలేజ్ లెక్చరర్ ఏలూరి బోసుబాబు హాజరైనారు. సుదీర్ఘకాలం అనంతరం కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఉబ్బితబ్బిబ్బయ్యారు. బ్యాచ్‌లో పలువురు రాజకీయాలలో రాణించగా మరికొందరు ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందగా, మరికొందరు వివిధ రంగాలలో వ్యాపారాలలో రాణిస్తున్నారు.వారిలో కొడాలి యుగంధర్ యుఎస్ఏలో సాఫ్ట్‌వేర్‌గా రాణిస్తున్నారు,కొల్లు మల్లారెడ్డి అశ్వాపురం ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు.కటకం పుల్లయ్య కొత్తగూడెం కోర్టులో అడ్వకేట్‌గా రాణిస్తున్నారు.మం॥డు రామచంద్రప్రసాద్ ప్రైవేటు సెక్టారులో మెడికల్ రిప్రజెంటేటివ్‌గా గుర్తింపు పొందారు.బత్తుల కృష్ణమూర్తి చావా మహేశ్వరరావు అమరపురి శివాజి బొమ్మరాతి ఎల్లయ్య తుక్కాని బిక్షంరెడ్డి కర్నాటి శ్రీనివాసరావు ఐటీసీ సింగరేణి భారజల కర్మాగారంలో ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ పొందారు.దైద రాజిరెడ్డి పులసాని రాంరెడ్డి కొల్లు లింగారెడ్డి రాజకీయాలలో క్రియాశీలక పాత్రలు పోషిస్తుండగా కందిమళ్ళ కృష్ణారెడ్డి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గుమ్మెళ్ళ రజిని నెల్లిపాకబంజరలోని శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులుగా సేవలందిస్తున్నారు.మల్లూరు నుండి హాజరైన విజయ గృహిణిగా విధులు నిర్వర్తిస్తోంది.బ్యాచ్ అంతా కలసి పాఠశాల సమీపంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు.బ్యాచ్‌లో 20మందికి 17మంది హాజరై తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.



## పప్పుల జాన్‌కు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :



మణుగూరు మండల కేంద్రంలోని రథం గుట్ట అర్బన్ పార్కు ఆవరణలో ఆదివారం మాల జర్నలిస్టులు, ఎంప్లాయిస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పప్పుల జాన్‌ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మాజీ సింగరేణి ఉద్యోగి మాలమహానాడు నాయకులు ఏసురత్నంను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్టులు, ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సింగరేణి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివాసీ సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాడె అప్పారావు, సువర్ణపాక రాములు, గొప్ప సుధాకర్, శ్రీను, సత్యనారాయణ, బొర్రయ్య, కృష్ణయ్య, శాంతయ్య, రాజేష్, సందీప్, సమ్మయ్య, మురళి, రాఘవులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

అశ్వాపురం,జనవరి28,(ప్రభాతవార్త).

చింతిర్యాల పంచాయతీలోని కట్టంవారిగూడెంలో 2లక్షల రూపాయల ఎంపీపీ నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు ఆదివారం ఎంపీపీ ముత్తినేని సుజాత శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మణరావు జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు పరీదుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యెక్కటి పుల్లారెడ్డి సత్యనారాయణరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పినపాక అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులుగా పీక మల్లిఖార్జునరావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 28 :



పినపాక నియోజకవర్గం అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులుగా పీక మల్లిఖార్జునరావును నియమించినట్లు ఆదివారం తెలిపారు. మణుగూరు మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు నూతన అసెంబ్లీ అధ్యక్షులుగా పీక మల్లిఖార్జునరావు, జనరల్ సెక్రటరీగా పాయం సింగరాజు, నియోజకవర్గం ఇంచార్జిగా వజ్జా శ్యాం, బొమ్మెర రాంబాబు, ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ మోహన్, రఫిక్, సెక్రటరీగా డబ్ల్యూసీ కుమార్, కల్తి మల్లయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్‌కే నవాబ్, ఇస్సంపల్లి లింగన్న, మహిళ కన్వీనర్‌గా బీఎస్పీ కుమారి, బీవీఎఫ్ కన్వీనర్‌గా ఎనగంటి సంపత్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు, జిల్లా అధ్యక్షులు నడిపింటి మధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక వెంకటేశ్వర్లు, బూర్గుల కరుణాకర్, బాగవతపు సతీష్‌యాదవ్, కొప్పుల రాంబాబు, నీరజ్, ప్రణయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని నార్లపురం కొమురమ్మ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సొసైటి చైర్మన్ మొగిలివెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సర్పంచ్ సిద్దెన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, ఉపసర్పంచ్ లింగస్వామి, అమ్మ చిరంజీవి, అయిత తిరుపతి, ఊరుగొండ కుమారస్వామి, పల్లకొండ నర్సయ్య, ఊరుగొండ రమేష్, కదుదూరి రగు, ఊరుగొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను హరించే చట్టాలను ఉపసంహరించుకోవాలి

నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త

కార్మికుల హక్కులను హరించే చట్టాలను తీసకువచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసేందుకు పెద్ద కుట్రతో నాలుగు చట్టాలను తీసుకువచ్చిందని దీంతో కార్మికులకు సంబంధించిన హక్కులను సాధించుకునేందుకు వీలు లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే ఆ అభివృద్ధికి మూలం కార్మికులే అని ఆయన గుర్తు చేశారు.అలాంటి కార్మికులను ఇబ్బంది కలిగించే ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దీనికోసం ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే బందును విజయవంతం చేయడంతో పాటు అన్ని వ్యాపార వర్గాలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడగ సమ్మయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, ఇస్లావత్ నెహ్రూ, నరేష్, ఈర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో దర్గా ఉత్సావాలు

దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట, గుండంచెరువుకట్టపై దర్గా ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దుగ్గొండి ఎస్ఐ పరమేష్, ఉత్సవాలను సందర్శించి మొక్కులు చెల్లించారు.

## నాచినపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల..కలుసుకున్నవేళ. మండ లంలోని నాచినపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో 1978–79లో పదో తరగతి బ్యాక్‌కు చెందిన 49మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేశారు. ముందుగా చదువులు చెప్పిన చెప్పిన గురువులు కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, తిరుపతిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 45 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులను ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకొని పాఠశాలలో చదువుకున్న తరగతి గదులను మొత్తం తిరిగి ఒక్కసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. 49మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఒకరినొకరు సమాచారం అడిగి తెలుసుకున్నారు. చక్రపాణి, లడె మోహన్‌రావు, గుడిపెల్లి సాయిరెడ్డి, సింగిరికొండ రమేష్, గోవర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణవేణి, స్వాతి, లీలావతి, మంజుల, రాధ, శ్రీనివాసరావు, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ టికెట్ నాకే కేటాయించాలి

-గత 20సంవత్సరాల నుండి పార్టీ బలోపేతానికి కృషిచేశా-కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు జిల్లామొత్తం తిరిగి ఏకతాటిపైకి తెచ్చాను

-టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలుస్తా-కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య



మహబూబాబాద్,జనవరి28,ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ నాకే ఇవ్వాలని పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషిచేశానన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అందరు వదిలి వెళ్లినా నేను మాత్రం పార్టీని అంటిపెట్టుకొని జిల్లా అంతా తిరిగి పార్టీ నాయకులను, కార్యకర్తలను సంయమన పరిచి ఏకతాటిపైకి తీసుకొచ్చానన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఆశించి నామినేషన్ వేయడం జరిగిందని పార్టీ అధినాయకత్వం సూచనల మేరకు నామినేషన్‌ను విరమించుకున్నానన్నారు. పార్టీకి విధేయునిగా పనిచేస్తూ వచ్చానని ఈ సారి పార్లమెంట్ టికెట్ తీసుకున్నే అర్హత నాకే ఉందన్నారు. ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన నాకు టికెట్ కేటాయించి చట్టసభల్లోకి పంపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుండి నేటి వరకు ఎరుకల సామాజిక వర్గానికి ఏ విధంగా న్యాయం జరుగలేదన్నారు. ఇప్పటికైనా పార్టీ అధినాయకత్వం స్పందించి టికెట్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో రాగం మల్లయ్య, కట్ల పాపయ్య, కేతిరి ఉపేందర్, సంపత్, ఎల్లేష్, తిరుమలేష్, భద్రయ్య, వెంకన్న, ఉపేందర్, ఎల్లయ్య, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన కార్ యూనియన్ పట్టణ అధ్యక్షునిగా బానోత్ ప్రసాద్



మహబూబాబాద్,జనవరి28,ప్రభాతవార్త

మహబూబాబాద్ సేవాలాల్ సేన కార్ యూనియన్ పట్టణ అధ్యక్షునిగా బానోత్ ప్రసాద్ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్‌నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌సేన జాతీయ కోర్‌కమిటీ సభ్యులు మోతిలాల్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబునాయక్, మాలోతు సురేష్‌నాయక్, యూనియన్ సభ్యులు బానోత్ బావ్‌సింగ్, సతీష్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాలలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



మహబూబాబాద్‌రూరల్, ,ప్రభాతవార్త

మండలంలోని రెడ్యాల గ్రామంలో తన తల్లి సరోజనదేవి జ్ఞాపకార్ధం బిగ్ టివి అధినేత వెన్నం విజయ్‌కాంత్‌రెడ్డి తన సొదరుడు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో కలసి సొంత నిధులు రూ.10లక్షలతో ఆదివారం వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం చేస్తానన్నారు. తన సొదరుడు శ్రీకాంత్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నాడని నేను కూడా అతని వెంట ఉండి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్‌లు సిద్దంగా ఉండాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి28,ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే పట్టభద్రతుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికై గ్రాడ్యుయేట్‌లు సిద్దంగా ఉండాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిత్ర వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య, హరికృష్ణరెడ్డి, కటిక శ్రీనివాస్, సంక బద్రినారాయణ, పద్మాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవ్, జలంధర్, చీకటి చంద్రయ్య, మురళీధర్‌స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మహబూబాబాద్‌రూరల్, ,ప్రభాతవార్త

ఉపాద్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం నెలల తరబడి నిలిపివేసిన పెండింగ్ బిల్లులను కాంగ్రెస్‌పార్టీ విడుదల చేస్తామని తమ మ్యానిఫెస్టోలో పెట్టారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. గతంలో మాదిరిగా మూడు రోజుల్లో బిల్లులు చెల్లించె విధానం అమలు చేయాలని కోరారు. అర్ధాంతరంగా వాయిదా వేసిన టిచర్ల పదోన్నతులు, బదిలీలను ఈ వేసవి సెలవుల్లో పూర్తి చేయాలన్నారు. జివో 317వల్ల స్థానికత కోల్పోయిన వారందరికి తగిన న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన విద్యారంగ హామిలన్నింటిని అమలు చేయాలని కోరారు. ఈ సమావవేశంలో జిల్ల ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య, బోల్లం శ్రీనివాస్, బాలాష్టి రమేష్, సైదుల్‌పాషా, జిల్లా కార్యదర్శులు సోమ విష్ణువర్ధన్, మల్లెల సాంబయ్య, చీకటి ఉపేందర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ˇజాతీయ విద్య అవార్డుకు ఎంపికైన వల్లినాయక్

గార్ల, జనవరి28 ప్రభాతవార్త:



ప్లగ్ ఇన్ పిఆర్ సంస్థ ప్రతి యేటా ప్రకటించే నేషనల్ ఎడ్యుకేషన్ అవార్డు ఈవిద్యాసంవత్సరం మండల పరిధి మర్రిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ అద్యాపకులు బి. వల్లినాయక్ ఎంపికైనారు. విద్యారంగం, సామాజిక సేవ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఎంపిక చేయడం జరుగుతుంది. మార్చి31న డిల్లీలో ఈఅవార్డును ప్రధానం చేసి సన్మానం చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో వివిధ పోటీపరీక్షలకు తర్ఫీదు అవుతున్న విద్యార్థులకు, యువతకు పోటీపరీక్షలపై అవగాహన కల్పించడమే కాక సామాజిక సేవ చేయడం జరుగుతుందని అవార్డుకు ఎంపిక వల్లినాయక్ అన్నారు. యువత రానున్న రోజులలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విడుదల చేసే నోటిఫికేషన్‌లకు ధరఖాస్తులు చేసుకొని లక్ష్యం, పట్టుదలతో కష్టమైన ఇష్టంగా చేసుకొని ప్రణాళిక బద్దంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటు చదివి ఉద్యోగాలను సంపాదించుకోవాలన్నారు. ఈప్రయాణంలో తనవంతుగా సలహా, సూచనలతో మీకు అందుబాటులో ఉంటానని సూచించారు. ఈ అవార్డు ఎంపిక పట్ల పలువరు ప్రముఖులు, అద్యాపకులు, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## భవననిర్మాణ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరణ



గార్ల, జనవరి28 ప్రభాతవార్త:

తెలంగాణ బిల్డింగ్, అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మండల కేంద్రంలో సుతారి,కూలీల అడ్డ వద్ద సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని సుతారులు, కూలీలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పి అమలు చేయకుండా గత పాలక ప్రభుత్వాలు కాలయాపన చేసి మోసం చేశారన్నారు. కార్మికుల హక్కుల చట్టాలను పట్టిష్టంగా అమలు చేయాలని ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వమంటున్న కాంగ్రెస్ ప్రభత్వం హయాంలోనైనా సంక్షేమ పథకాలను తక్షణమే విడుదల చేసి కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మేస్త్రీలు మౌలానా, జడశ్రీను, వీరయ్య, లల్లు, సత్యం, లాలు, రవీందర్, వెంకన్న, యాదగిరి, వేణు, కూలీలు, తదితరులున్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి28,ప్రభాతవార్త



దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాకళాకారులు ఉద్యమించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేర్పుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో జరిగిన నాలుగవ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి హిందు, ముస్లిం, క్రిస్టియన్‌ల మద్య చిచ్చుపెడుతున్నారని, బలహీన వర్గాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50ఏళ్లు దాటిన కళాకారులకు నెలకు రూ.10వేల పెన్షన్ అందించాలని అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కళాకారులకు అందించాలని డిమాండ్ చేశారు. కొమ్ము శ్రీనివాస్, హరిత, బోరస్వామి, అలువాల రామకృష్ణల అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సూర్నపు సోమయ్య, నక్క సైదులు, జంగం ఉప్పలయ్య, ఆకుల రాజు, నక్క ఉప్పలయ్య, కడారి విజయ, జ్యోతి, రామయ్య, కడియం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో ఉచిత నేత్ర, దంత వైద్యశిబిరం విజయవంతం



సత్తుపల్లి, జనవరి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని బి. గంగారం 15వ బెటాలియన్‌లో ఆదివారం సత్తుపల్లి లయన్స్‌క్లబ్ మరియు 15వ బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా దంత మరియు కంటి వైద్య విబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరాన్ని బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని మనిషిలోని అన్ని అవయవాల కన్నా ముఖ్యమైనవి కళ్ళ మరియు దంతాలని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని వీటి సమస్యలున్న వారందరూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరానికి బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు వారి కుటుంబ సభ్యులు, గంగారం మరియు చుట్టు పక్కల గ్రామాలవారు దాదాపు 200 మందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. వెంకన్న, వైద్యులు డా. బి. శ్రీనివాస్, డా. జూపల్లి వెంగలరావు,దంత వైద్యులు డా. పెద్దిరాజు, సత్తుపల్లి లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ మందపాటి ప్రభాకర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ చలపతిరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డి. కృష్ణయ్య, పి. రమేష్, కోశాధికారి జి. శ్రీనివాసరావు,సత్తుపల్లి లయన్స్‌క్లబ్ సిబ్బంది, బెటాలియన్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మండల నూతన కమిటీ ఎన్నిక



అన్నపురెడ్డిపల్లి, జనవరి 28, ప్రభాతవార్త: ఆర్యవైశ్యస ఘం ం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ వాసవీ విఘ్నేశ్వరకళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా దోసపాటి శంకరరావు, సెక్రటరీగా దారా ప్రవీణ్,కోశాధికారిగా దారా ప్రదీప్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని ఆర్యవైశ్య సంఘం సభ్యులుశాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ సహాయ, సహకారాలు అందిస్తామని, ఈ అవకాశ మిచ్చిన వారందరికీకృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య ప్రముఖులు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, వనమా శ్రీను, నగేష్, సీతయ్య, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నఊరు కోసమే " పే బాక్ సంస్థ "

దమ్మపేట రూరల్,జనవరి28 ప్రభాతవార్త : తనను కన్న తల్లిదండ్రులకు, తన గ్రామానికి ఎంతోకంత సేవలు అందించాలనే లక్ష్యంతోనే " పే బాక్ స్వచ్ఛంద సేవా సంస్థను " ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టానని సంస్థ వ్యవస్థాపకులు పెంకి విజయ్ తెలిపారు.



నాగుపల్లి గ్రామానికి చెందిన పెంకి ఆరోగ్యం మొదటి కుమారుడైన విజయ్ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో అక్కడక్కడ పబ్లిక్ ప్రదేశాలలో సిమెంట్ బల్లలు ఏర్పాటు, త్రాగునీటి అవసరాలకోసం నీటి సరఫరా, వైద్య సమస్యల పరిష్కారం వంటివి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులందరికి నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, అందించారు. తనకు స్వచ్ఛంద సేవలు చేయాలనే ఆలోచన ఉందని, కానీ ఎవరికి ఎలా విద్యా పరంగా సహాయపడగలనో తెలియ దని, ఎవరైనా విద్యార్థులు ,ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## అవార్డు గ్రహీతకు విశ్రాంత ఉద్యోగ సంఘం శుభాకాంక్షలు



దమ్మపేట విజెన్సీ, జనవరి 28, ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దమ్మపేట ఏపిజివిబి మేనేజర్ రామకృష్ణారెడ్డి ఉత్తమ సేవలందించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డు అందుకున్న బ్యాంక్ మేనేజర్‌కు దమ్మపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం రావెల్లి అజయ్ కుమార్, సిహెచ్. సూర్యనారాయణ, రామచంద్రరావు, హైదర్, డి. లక్ష్మీ,ఎస్. సాంబయ్య, ఎ.లక్ష్మీ, నారాయణలతోపాటు విశ్రాంత ఉద్యోగుల కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫొటోగ్రాఫర్ల మండల కమిటి ఎన్నిక

అన్నపురెడ్డిపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



మండల ఫొటోగ్రాఫర్ల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలకేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షునిగా లక్ష్మణరావు,సెక్రటరీగా లాల్‌సాహెబ్, కోశాధికారిగా నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగాఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, ఫొటో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ వైద్యం గిరిజనులకు అందించండి

దమ్మపేట రూరల్,జనవరి28 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో గిరిజనులే అత్యధిక శాతం ఉండటంతో ఉన్నత వైద్యం కోసం పట్టణాలను ఆశ్రయించాల్సి వస్తుందని, కార్పోరేట్ స్థాయిలో ఆరోగ్యవంతమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో నిరుపేదలకు, గిరిజనులకు అందించాలని వైద్యులను శాసనసభ్యులు జారె ఆదినారాయణ కోరారు. ఆదివారం " అమ్మ వైద్యశాల " ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఎన్ని సేవలు రోగులకు అందిస్తున్నప్పటికీ ఎక్కువ శాతం ప్రజలు ప్రైవేట్ వైద్యశాలలనే ఎంచుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వెంకట్, క్రిటికల్ కేర్ మరియు క్లినికల్ ఫార్మకాలజిస్ట్, పవన్ ఆర్థో స్పెషలిస్ట్,మల్లారెడ్డి మెడికల్ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు దారా ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, కెవి సత్యనారాయణ, పర్వతనేని ప్రసాద్, పెద్దబాబు, పగడాల రాంబాబు, పొన్నగంటి వెంకయ్య,గడ్డిపాటి సత్యం,చిన్నశెట్టి యుగంధర్, గోపిశాస్త్రి, సాయిల నర్సి ,చక్కిరాల మల్లేశ్వరరావు,చిన్నశెట్టి చిట్టిబాబు, కందుల వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## హింధూ ధర్మ విజయం కోసం ద్వారకా తిరుమల పాదయాత్ర





దమ్మపేట రూరల్,జనవరి28 ప్రభాతవార్త : ప్రజలలో ఆధ్యాత్మిక శక్తిని పెంచాలని, హైందవ సనాతన ధర్మాన్ని పెంపొందించాలనే కాంక్షతో పాల్వంచ పట్టణానికి చెందిన పలువురు ఉద్యోగులు, రిటైర్డ్ అధికారులు, వ్యాపార వేత్తలు మూడురోజుల పాటు ద్వారక తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. . ఆదివారం పాదయాత్ర చేస్తూ భక్తులు కనపడటంతో వారిని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం ఇలా మూడు రోజులపాటు వందల సంఖ్యల్లో హిందూ ధర్మాన్ని , దాని ప్రత్యేకతను తెలియజేస్తూ ప్రయాణిస్తున్నామని అన్నారు. రాత్రి అవగానే దగ్గరలోని దేవాలయాలు, సత్రాలను ఆశ్రయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాగులూరి కృష్ణ,కుక్కల సాంబయ్య,విజయ్,సీతారామారావు,సురేష్,బోయపాటి శ్రీను,హేమనాథ్,రాము తదితరులు ఉన్నారు.

## పాదయాత్ర భక్తులకు పండ్లు పంపిణీ

: హిందూ ధర్మ ప్రచారం కోసం పాదయాత్ర చేస్తున్న భక్తులు పాల్వంచ నుండి దమ్మపేటకు చేరుకున్నారని తెలుసుకున్న భక్తులు కొందరు మార్గమధ్యలో ఉన్న పాదయాత్ర చేసే భక్తులకు సంఘీబావంగా ఫలాలు అందించారు. ఎవరికి వారే ముందుకు వచ్చి భస ఏర్పాట్లు , విందు ఏర్పాట్లు చేస్తూ హిందువుల ఐక్యతను చాటుతున్నారని అన్నారు. ఫలాలను అందించిన వారిలో నాగుపల్లికి చెందిన మాజీ యంపిటిసి ఇస్లావత్ శ్రీనివాసరావు, కుంపటి వేణు, నాగేశ్వరరావు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

నిడమనూరు, జనవరి 28, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు గన్నెపాక లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆదివారంసమావేశం నిర్వహించి మండల నూతన అధ్యక్షుడిగా ఇంజమూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా తరి వెంకన్నను నియమిం చారు. లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణకై ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన జారే

అన్నపురెడ్డిపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన వరాకుశం రాజ కుమార్తె అన్నప్రాశన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ప్రమాదంలో గాయపడినవారిని, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, ఇటీవల అనారోగ్యంతో మరణించినవారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జారే వెంట మండల అధ్యక్షులు వనమా గాంధీ,సర్పంచ్ బోడా పద్మ, నాయకులు వర్సా వెంకటేశ్వరరావు, లాలయ్య, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వంపై పోరు

కారేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై దేశవ్యాప్త పోరును నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లిలోని బాగం రామనర్సయ్య భవన్‌లో సీఐటీయు మండల కార్యదర్శి కె నరేంద్ర అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, ఐఎన్‌టీయుసీ నాయకులు తలారి చంద్రప్రకాష్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, జిల్లా నాయకులు ఎన్వీ రాకేష్, గుగులోత్ తేజానాయక్, ఏఐటీయుసీ నాయకులు బోళ్ళ రామస్వామిలు మాట్లాడుతూ.... రైతు గిట్టుబాటు ధర కల్పనలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. స్వామినాధన్ కమిటీ సిఫార్స్ మేరకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు కేంద్రం ఇచ్చిన హామీని అమలు చేయకుండా రైతు వ్యతిరేక విధానాలను అమలుకు మొండిగా ప్రయత్నిస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసి లేబర్



కోడ్లతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రాజ వ్యతిరేక పాలకులపై ఫిబ్రవరి 16న జరుగు కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను అఖిలపక్ష ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 1న కారేపల్లిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కె శ్రీనివాస్, రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి, తాటి పాపారావు, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



కారేపల్లి,జనవరి 28, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చీమలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాళోత్ రఘుపతి ఇటువల కాలంలో అనారోగ్యంతో మరణించగా ఆదివారం దశదినకర్మ నిర్వహించగా టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల బాధిత కుటుంబాన్ని పరామర్శించి రఘుపతి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులరప్పించి, కుటుంబ సభ్యులను ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి నర్సయ్య, మాలోత్ బావుసింగ్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, వీరయ్య, బానోత్ బాసూ, రాజ్‌కుమార్, సట్టు వీరభద్రం, కృష్ణ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధిస్తా

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా,జనవరి28,ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి4న వైరాలో నిర్వహించడం జరుగుతుందని వైరా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఆదివారం వైరాలోని అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మిట్టపల్లి ఫంక్షన్ హాల్‌లో వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల నేపద్యంలో ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు పెట్టాలని, బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల ఈ నేపద్యంలో ఖమ్మం పార్లమెంటరీ వైరా నియోజకవర్గ సమావేశం ఫిబ్రవరి4న వైరాలో ఏర్పాటు చేయడం





జరిగిందని ఈ సమావేశానికి బిఆర్ఎస్ రాష్ట్ర అగ్రనేతలతో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్ధసారధిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు పలువురు అగ్రనేతలు జిల్లా నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో పూడ్చుకుంటామని ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ ఎవరు పోటీ చేసినా వారి గెలుపులో వైరా నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగాప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా నేను బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కష్టాల్లో పాల్పంచుకుంటుందని ఎన్ని ఇబ్బందులు ఎదరైనా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా కార్యకర్తల ముందుకు సాగాలని, అధైర్యపడవద్దని ధైర్యంగా పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐదు మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడికి బల్లలు వితరణ

కారేపల్లి, జనవరి 28, ప్రభాతవార్త :



కారేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న గంగమ్మ తల్లి దేవాలయానికి మండల కందుకూరి ప్రసాద్ నరేష్ కేంద్రానికి చెందిన కందుకూరి రమేష్‌లు బల్లలను వితరణగా ఆదివారం ఆలయ నిర్వాహకులు ఇమ్మడి తిరుపతిరావుకు అందజేశారు. దాతల తండ్రి గురప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తండ్రి జ్ఞాపకార్ధం అతని కుమారులు ప్రసాద్, నరేష్, రమేష్‌లు సింగరేణి శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యం కోసం సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడి నిర్వాహకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.... భక్తుల సౌకర్యార్ధం బల్లాలు ఏర్పాటు చేసిన వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వహకులు ఇమ్మడి తిరుపతిరావు, శ్రీ వెంకటేశ్వర దేవాలయ మాజీ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, తురక రవి, వాసు, జూపల్లి తదితరులు పాల్గొన్నారు.

## లక్షయ్యకు ఘన సన్మానం



కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్యూర్టీ గార్డ్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ముస్తాక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి కె.ఏడుకొండలు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె మునీర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.కన్నయ్య, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం సలహాదారులు కె.వెంకటేశ్వరరావు, ఉద్యోగ, ఉద్యోగస్తుల సంఘం నుండి అసిస్టెంట్ సెక్రటరీ మహమ్మద్ హుజురుద్దీన్, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్యూర్టీ గార్డ్ యూనియన్ ప్రెసిడెంట్ చాగర్ల లక్ష్మయ్యకు ఆదివారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉత్తమ అవార్డును లక్ష్మయ్యకు ప్రదానం చేయడంతో వారు శాలువా పూలమాలతో సత్కరించి సేవలను కొనియాడారు.

## డోజర్‌తో లెవలింగ్

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:



ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో పైప్ లైన్ మరమ్మత్తుల కోసం తీసిన గుంతను డోజర్ సాయంతో ఆదివారం లెవలింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రాసన్న వేడుకలు

కామేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:

పండితాపురం గ్రామానికి చెందిన మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, నాగలక్ష్మీల మనవరాలు పర్ణిక, ధర్మసోత్ నాగేశ్వరరావు, పార్వతిల కుమారుడు తారకరామ్ పుట్టు వెంట్రుకలు తీయు వేడుకలు పండితాపురం బస్టాండ్‌లో వేర్వేరు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఏపూరి మహేందర్ కుమార్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు చిత్తారి సింహాద్రి యాదవ్, దుబాకుల శ్రీనివాస్‌లు పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవి పర్ణికను ఆశీర్వదించారు. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దగ్గరుండి ఏర్పాట్లను చూశారు

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పేద బిడ్డకు పలువురి అభినందనలు

ఆత్మకూర్,28జనవరి,ప్రభాతవార్త:



ఏపూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రేసు యాక స్వామి కష్టపడి ఉన్నత ఉద్యోగం సంపాదించాడు. ముంబైలో కేంద్రప్రభుత్వ సంస్థలో ప్రతిష్టాత్మక ఉద్యోగం సంపాదించిన స్వామిని ఆదివారం హైద్రాబాద్‌లో ఆర్టీఐ మాజి ఉమ్మడి రాష్ట్ర కమీషనర్ డాక్టర్ వారే వెంకటేశ్వర్లు యాదవ్ , ప్రజాసంఘాల జెఏసి ప్రెసిడెంట్ జైబోరన్న , నేతాజి సుభాష్ చంద్రబోస్ , అరోరా గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అరోరా, ప్రజా ఉద్యమకారులు నావిలే వెంకటేశ్వర్లు ,రైతు సంఘం అధ్యక్షులు ఏర్పుల అంజన్న యాదవ్‌లు ఘనంగా సన్మానించారు.

## కుట్టుమిషన్ వితరణ




వైరా,జనవరి28,ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం పెళ్లిరోజు జరుపుకుంటున్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్ డాక్టర్ చంద్రకళ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా వైరాకి చెందిన షేక్ జానిమియాకు కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, యనమద్ది శ్రీను, కె.గోపి, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## హక్కులను హరించే చట్టాలనుఉపసంహరించుకోవాలి



నల్లబెల్లి, జనవరి 28, ప్రభాతవార్త

కార్మికుల హక్కులను హరించే చట్టాలను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసేందుకు పెద్ద కుట్రతో నాలుగు చట్టాలను తీసుకువచ్చిందని దీంతో కార్మికులకు సంబంధించిన హక్కులను సాధించుకునేందుకు వీలు లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే ఆ అభివృద్ధికి మూలం కార్మికులే అని ఆయన గుర్తు చేశారు.అలాంటి కార్మికులను ఇబ్బంది కలిగించే ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దీనికోసం ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే బందును విజయవంతం చేయడంతో పాటు అన్ని వ్యాపార వర్గాలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడిగ సమ్మయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, ఇస్లావత్ నెహ్రూ, నరేష్, ఈర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాచినపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో కలుసుకున్నవేళ. మండ లంలోని నాచినపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో 1978–79లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 49మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేశారు. ముందుగా చదువులు చెప్పిన చెప్పిన గురువులు కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, తిరుపతిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 45 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులను ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకొని పాఠశాలలో చదువుకున్న తరగతి గదులను మొత్తం తిరిగి ఒక్కసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. 49మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఒకరినొకరు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి, లడె మోహన్‌రావు, గుడిపెల్లి సాయిరెడ్డి, సింగిరికొండ రమేష్, గోవర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణవేణి, స్వాతి, లీలావతి, మంజుల, రాధ, శ్రీనివాసరావు, శంకర్‌రావు, గుండెకారి చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


## జక్కంపూడిని పరామర్శించిన మంత్రి తుమ్మల



తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శిం చారు. గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న జక్కంపూడిని తుమ్మల పరామర్శించి, అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మల వెంట బిక్కసాని నాగేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సామినేని రామప్పారావు తదితరులున్నారు.

## సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి




కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని హనుమాన్ తండా గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని వారిని సన్మానించారు. సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తైనందున సన్మానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ నాయకుడు అయిన పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేస్తే ప్రతి ఒక్క నాయకుడిని గుర్తు పెట్టుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని కృష్ణ, అత్తులూరి రంగారెడ్డి, ఏనుగు సత్యంబాబు, కెవిఆర్, పుల్లయ్య, జక్కు కృష్ణయ్య, పెద్దబోయిన సాయి, వెంకి, బంధం, రాధాకృష్ణమూర్తి, బుర్రి వెంకట రామయ్య, బుర్రి వీరయ్య, వైఎస్. శ్రీను, బి. కృష్ణయ్య, గుగులోతు ప్రసాద్, బాగం ప్రభాకర్ చౌదరి, పాపబత్తిని నగేష్, బానోతు చందు, ఉస్మాన్, భాగం ప్రభాకర్‌రెడ్డి, నరసింహారావు, యాకుబ్‌పలి, తురాబలి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తాలూరు వెంకటేశ్వరరావు, తండు రాములు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్....

మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన పిట్టల విశ్వనాథం–రుక్మిణమ్మ మనుమరాలు రామకృష్ణ– మహేశ్వరి కుమార్తె పుట్టు వెంట్రుకల వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి పాల్గొని చిన్నారి సన్నికను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎస్సైగా షాకీర్

కల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త



కల్లూరు సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా షాకీర్ ఆదివారం బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఖమ్మం నుండి బదిలీపై వెళ్ళి కల్లూరు ఎస్సైగా బాధ్యతలను చేపట్టనున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రఘు బదిలీపై ఖమ్మం ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సై షాకీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడి



పెనుబల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగగూడెం గ్రామ శివారు గట్టుగూడెం మామిడి తోటలో ఆదివారం నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ. 3 వేల నగదు, రెండు పందెం కోళ్ళు, రెండు కోడి కత్తులు, 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, 7 గురు పందెం రాయుళ్ళను అరెస్టు చేశారు. మరి కొంత మంది పరారీలో ఉండగా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వియం. బంజర్ పోలీస్‌లు తెలిపారు.

## తిమ్మంపేటలో దర్గా ఉత్సావాలు

దుగ్గొండి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట, గుండంచెరువుకట్టపై దర్గా ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దుగ్గొండి ఎస్ఐ పరమేష్, ఉత్సవాలను సందర్శించి మొక్కులు చెల్లించారు.




## స్నేహితురాలికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేత



సత్తుపల్లి,జనవరి 28,ప్రభాతవార్త:

1986–87 విద్యా సంవత్సరంలో సత్తుపల్లి మండలంలోని గంగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పిల్లి సలోమి తోటి మిత్రులు ఆర్థిక సహాయంగా రూ. 50,000 ఆదివారం అందజేయడం జరిగింది. ప్రస్తుతం సలోమి పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామంలో నివాసముంటున్నారు. ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఆమెను పరామర్శించి ఈ సందర్భంగా ఆమెకు రూ. 50 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సలోమి తోటి మిత్రులైన కొండపల్లి కొండలరావు, లక్ష్మణ్‌సింగ్, పున్నం రాంమ్మూర్తి, సోయం నాగేశ్వరరావు, సోయం వెంకటేశ్వరరావు, డి. రామకృష్ణ, తన్నీరు శ్రీనివాసరావు, జంగాల నాగభూషణం, డి.వి.ఎస్.ఎన్. రెడ్డి,ఎండి ఆరీఫ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలు వీరే

తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక (జేవివి) తెలంగాణ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన తల్లాడ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రథమ ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జట్పిహెచ్ఎస్. అన్నారుగూడెం ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జట్పిహెచ్ఎస్ కుర్నవల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియంలో బాలభారతి విద్యాలయం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ ప్రసాద్, హెచ్ఎం ప్రసూన, మాదినేని నరసింహారావు, జీఎన్. మురళీకృష్ణ, దగ్గుల కమలాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎస్సై బదిలీ






తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

తల్లాడ ఎస్సై పి. సురేష్ బదిలీ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో ఎస్సై ఖమ్మం బదిలీ కాగా, రఘునాథపాలెం ఎస్సైగా పనిచేస్తున్న కొండలరావు తల్లాడ రానున్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శ



తల్లాడ, జనవరి 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఇటీవల మృతిచెందిన తోట నరసయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆదివారం పరామర్శించారు. నరసయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాగమయి ఓదార్చి మనోధైర్యం నింపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, నాయకులు, పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో అవిశ్వాస ముసలం- నెగ్గేనా.. వీగేనా..?

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**

ఈ నెల 30న నర్సంపేట మున్సిపాలిటి చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గేనా... వీగిపోయేనా...? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌ను పదవి నుండి తొలగించాలంటూ సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఇటీవల అవిశ్వాసం పెట్టిన విషయం తెలిసిందే. కాగా జిల్లా అధికారులు ఈ నెల 30న తన బలాన్ని నిరూపించుకోవాలని చైర్మన్‌కు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటిలో 24మంది కౌన్సిలర్లకు గాను 18మంది టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఉండగా ఆరుగురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ పోటీ చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఓటమికి పట్టణంలో చైర్మన్ కారణమంటూ మిగతా టిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించి పదవికి రాజీనామా చేయాలని పట్టుబట్టారు. తానొక్కడ్కనే ఓటమికి కారణం ఎందుకు అవుతానని మిగతా కౌన్సిలర్లు ఎందుకు కారణం కాదని తానెందుకు రాజీనామా చేయాలని చైర్మన్ ఎదురుతిరిగారు. అవిశ్వాసం పెట్టే సమయంలో 14మంది కౌన్సిలర్లు సంతకాలు పెట్టినప్పటికి అవిశ్వాసం నెగ్గాలంటే 24 మందిలో 1/3 మెజార్టీని చూపించాల్సి ఉంటుంది. ఇందుకు 17మంది సభ్యులు కావాల్సి ఉండగా టిఆర్ఎస్ కౌన్సిలర్‌లో 14మంది ఒకవర్గమైతే చైర్మన్‌తో కలుపుకొని మరో నలుగురు ఒక వర్గంగా విడిపోయారు. అవిశ్వాసం పెట్టిన 14మంది మరో ముగ్గురు కౌన్సిలర్లు కావాల్సి ఉంది. అవిశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్న ముగ్గురు టిఆర్ఎస్ కౌన్సిలర్లు చైర్మన్ వైపు ఉన్నారు. అయితే మిగతా 14మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కలుపుకొని అవిశ్వాసం నెగ్గాలని ప్రయత్నం చేపట్టారు. కాని కాంగ్రెస్ కౌన్సిలర్లు మాత్రం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అవిశ్వాసానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. చైర్మన్ గుంటి రజిని కిషన్ మరో ముగ్గురుతో కలిసి క్యాంపుకు వెళ్లిపోయారు. అవిశ్వాసం నెగ్గాలంటే 17మంది కావాల్సి ఉండగా 14మంది కౌన్సిలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. 30న ప్రవేశపెట్టే బలపరిక్ష వీగిపోయే పరిస్థితులు ఉండటంతో 14మంది చేసిన ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలిపోయింది.

### పార్టీకి కట్టుబడి ఉన్న ఆ నలుగురు....

చైర్మన్ గుంటి రజిని కిషన్‌పై అవిశ్వాసం పెట్టాలనే టిఆర్ఎస్ కౌన్సిలర్లు చేసే ప్రయత్నంలో చైర్మన్ గుంటి రజిని కిషన్‌తో పాటు కౌన్సిలర్లు దార్లరమాదేవి, పాష, రాయిడి కీర్తిరెడ్డిలు మాత్రం పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉన్నారు. మిగతా 14మంది కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చెప్పినప్పటికి వినకపోవడంతో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లలో విభేదాలు తలెత్తడంతో అవిశ్వాస ప్రయత్నం అబాసుపాలైన పరిస్థితి కనపడుతుంది. 14మంది కౌన్సిలర్లు పెద్ది ఆదేశాలను సైతం లెక్కచేయకపోవడం నలుగురు కౌన్సిలర్లు మాత్రం పెద్ది ఆదేశాలకు అనుగుణంగా పార్టీకి కట్టుబడి ఉన్నారనే ప్రచారం జరుగుతుంది.

### పదవికి ఆశపడని కాంగ్రెస్ కౌన్సిలర్లు....

టిఆర్ఎస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస



ప్రయత్నంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు మాత్రం ఆచితూచి తమ నిర్ణయాలన్నింటిని తీసుకోవడం పట్ల పట్టణ ప్రజలతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తుండగా అవిశ్వాసం పెట్టి చైర్మన్‌ను మారిస్తే ఒక సంవత్సరంలో ఒరిగేది ఏమి లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసి తాము మాత్రం తమ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలను గౌరవించి అవిశ్వాసానికి దూరంగా ఉంటామని బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. 14మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు ఏదేమైనప్పటికి చైర్మన్‌ను మార్చడం కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌ను చైర్మన్‌ను చేసేందుకు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికి ఇందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆశ పడకుండా అవిశ్వాసానికి దూరంగా ఉండటం వారి రాజకీయ క్రమశిక్షణకు నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తీసుకున్న నిర్ణయం రాజకీయ పరంగా ఎంతో మంచి ఆలోచన అని రాజకీయ విశ్లేశకులు భావిస్తున్నారు.




## డిసిసిబి చైర్మన్ పదవి మల్లిబాబుయాదవ్‌కు ఇవ్వాలి



**నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబుయాదవ్‌కు డిసిసిబి చైర్మన్ పదవిని ఇవ్వాలని జిల్లా యాదవ సంఘం బాధ్యులు, గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకులు మల్లెబోయిన శ్రీనివాస్, కనకబండి రమేష్ , మల్లెబోయిన ఉపేందర్, చిలకల లింగయ్య, మారుతి కోటి డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి నందు వారు స్దానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాజకీయ అనిశ్చిత కారణంగా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం చైర్మన్ పదవి కోల్పోవడం దురదృష్టకరమని వారు చెప్పారు. ఎంతో అనుభవం ఉన్న మేకల మల్లిబాబుయాదవ్‌కు డిసిసిబి చైర్మన్ పదవి ఇవ్వడం సబబు అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, చంద్రకాని మధు, బొమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వాన్ని వ్యాప్తి చేస్తున్న కవి కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి

## -ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య

**నర్సంపేట,జనవరి 28, ప్రభాతవార్త**

కవిత్వాన్ని వ్యాప్తి చేస్తున్న కవి కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి ని దర్భశయనం శ్రీనివాసాచార్య వ్యాఖ్యానించారు.ఆదివారం పట్టణంలోని స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్(ఉఎంఎ హాల్)లో కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి రాసిన రెండు ప్రేమల వాన పుస్తక సంపుటాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తకంలోని కవిత్వంలోని మానవతావాదం,జీవన తాత్వికత మెండుగా ఉన్నాయన్నారు.ఆమె అనే కవితలో జీవన సహచరిపై ఉండాల్సిన అనురాగ,,బాధ్యతల్ని ఆయన ఎలా కవిత్వీకరించారో తెలియజేశారు.కవి



సంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ మాట్లాడుతూ భావుకత,నిండు మానవ జీవిత సారం ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు.ఆర్ధ్రత నిండిన కవిత్వమని,జీవన తాత్వికత వైపు నడిపించే కవిత్వమని తెలిపారు.సున్నిత భావాల సమాహారం,సమాజాన్ని మేల్కొలిపే పలు అంశాలు అ కవిత్వంలో ఉన్నాయని స్పష్టం చేశారు.సమాజ హితాన్ని కోరుతునేదే కవిత్వం అని అదే ఎక్కువ కాలం కొనసాగుతుందని పేర్కొన్నారు.మనషుల్ని అర్థం చేసుకోని ముందుకు సాగించే కవిత్వం రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.పాఖాల కవుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు జిఎం జేయుడు, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సుబ్బారావు, కవులు బండారి రాజ్‌కుమార్, లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, వద్లకొండ దయాకర్, పుచ్చ కుమారస్వామి, చిట్ల ప్రేమ్‌కుమార్, శిల్పా, జగదీష్, బిల్లా మహేందర్, కుంజ కళ్యాణి, చుక్కల సుదర్శన్, శ్రీలేఖ, సాహితి, శ్రీరంగస్వామి, తండా హరీష్‌గౌడ్, తెలంగాణ సుప్రసిద్ధ కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## తమ్మినేనిని పరామర్శించిన సిపిఎం మండల నేతలు



**నేలకొండపల్లి, జనవరి 28 ప్రభాతవార్త:**

ఇటీవల అనారోగ్యంకు గురైన రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఆదివారం హైదరాబాద్ నందు నేలకొండపల్లి మండల సిపిఎం నాయకుల బృందం పరామర్శించారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్య పరిస్దితిని వారు అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని వీరభద్రం త్వరగా కోలుకుని సంపూర్ణఆరోగ్యవంతులు కావాలని వారు కోరారు. తమ్మినేని వీరభద్రంను పరామర్శించిన వారిలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, రాసాల కనకయ్య, ఎడ్ల తిరుపతిరావు, మారుతి కొండలరావు, చిర్రా రాజు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని నార్లపురం కొమురమ్మ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సొసైటి చైర్మన్ మొగిలివెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సర్పంచ్ సిద్దెన రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దిన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి హరీష్, ఉపసర్పంచ్ లింగస్వామి, అమ్మ చిరంజీవి, అయిత తిరుపతి, ఊరుగొండ కుమారస్వామి, పల్లకొండ నర్సయ్య, ఊరుగొండ రమేష్, కడుదూరి రగు, ఊరుగొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డిపో రిటైర్డ్ ఉద్యోగుల కమిటి ఎన్నిక

**నర్సంపేట, జనవరి 28, ప్రభాతవార్త**



డిపో రిటైర్డ్ ఉద్యోగుల వార్షిక సమా వేశం ఆదివారం రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వం రావు, రీజియన్ కార్యదర్శి కెడి రెడ్డి, రీజియన్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా మోహనాచారి, గౌరవ అధ్యక్షులుగా ఏపీ రావు, అధ్యక్షులుగా ఏఎంరావు, కార్యదర్శిగా ఎల్ఎన్‌రావు, సహాయ కార్యదర్శిగా కే.జనార్ధణ్, ఉపాధధ్య క్షులుగా డిపి రాజు, ఎస్.రాజేశ్వర్, కేఎస్ రావు, జి.వెంకటేశ్వర్లు, వివిఎస్‌రెడ్డి, డి.రమేష్, కోశాధికారిగా కెయస్‌రెడ్డి, పబ్లిసిటి సెక్రటరీగా షాబుద్దిన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## లచ్చయ్యలేని లోటు కుటుంబానికి తీరని లోటు మాజి మార్కెట్ చైర్మన్ భుజంగరావు

**పెన్‌పహాడ్,28జనవరి,ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన వగ్గు లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందగా , ఆయన పార్థీవదేహానికి మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.సంతాపం తెలిపినవారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మాజి ఉప సర్పంచ్ వగ్గు సైదులు, శివ నాయక్, క్రాంతి, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

**-ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు**

**-ఖమ్మం డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం**

**-అధ్యక్ష, కార్యదర్శులుగా పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ళ రోశయ్య ఎన్నిక**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీని నూతన ప్రభుత్వం అమలు చేయాలని, ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించి, పెండింగ్‌లో ఉన్న రెండు వేతన సవరణలు అమలు చేసి, ఆర్టీసీ ఉద్యోగులకు భరోసా కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డిపో కమిటీ ఉపాధ్యక్షులు హెచ్చు వసవయ్య సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. డిపో కార్యదర్శి గుండు మాధవరావు, ఖమ్మం ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులను తెలియజేశారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లుల ప్రసంగిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులుగా సిరిపురపు సీతారామయ్య, గుర్రం రామారావు, కోశాధికారిగా డి.సరితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, రాష్ట్ర వ్యాప్త పిలుపులను ఖమ్మం డిపోలో జయప్రదం చేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహించి రిలీఫ్ అయిన సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావులను, ఈనెలలో రిటైర్డ్ కాబోతున్న డ్రైవర్ సిహెచ్.కృష్ణమూర్తిని శాలువాలతో బాడీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ప్రచార కార్యదర్శి తోకల బాబు, రీజియన్ కోశాధికారి ఎస్‌కే.పర్వీనా, నాయకులు రంగా రామారావు, జీ.కృష్ణ, బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి, ఏ.కిరణ్, ఎండి.పర్వేజ్, హెచ్చు బసవయ్య, రాజనాల నాగమల్లేశ్వరరావు, ఆర్‌ఈవి కుమార్, బుడిగం శ్రీను, గడ్డం అయోధ్య, ఐ.ముత్తయ్య, సిహెచ్.వీరయ్య, వై.అశోక్, బి.శంకర్, మల్లెబోయిన పెద్ద శ్రీను, వి.కే.రావు, జి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గడువులోగా సీఎంఆర్ రైస్ డెలివరి చేయాలి

**లక్ష్యం చేరని మిల్లర్లు బ్లాక్ లిస్ట్ లోకే**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**ఖమ్మం,జనవరి 28, ప్రభాతవార్త ః**
సీఎంఆర్ రైస్ డెలివరికీ ప్రభుత్వం ఈ నెల 31వరకు గడువు ఇచ్చిందని, ఆ లోగా కేటాయించిన లక్ష్యం మేరకు మిల్లర్లు సీఎంఆర్ రైస్ డెలివరి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలోని సత్యనారాయణ సిల్కి అండ్ సార్టెక్స్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఖరీఫ్ సీఎంఆర్ రైస్ డెలివరీ విషయమై కేటాయించిన లక్ష్యం ఇంత వరకు అందించిన రైస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకొని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సీఎంఆర్ డెలివరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరికి గడువు పొడిగింపు ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంకనూ 3354,577 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరి చేయాల్సి ఉందన్నారు. లక్ష్యం చేరని మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో ఉంచనున్నట్లు తగు చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ హెచ్చరించారు.



## మురళికు విశిష్ట భారత సేవా రత్న పురస్కారం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**
భద్రాచలంకు చెందిన యువకుడు, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల్లో గత 18 సంవత్సరాలుగా 50 సార్లుకు పైగా రక్తదానం చేసి, తోటి వారితో రక్తదానం చేయిస్తూ పలువురుని అవసర పరిస్థితుల్లో ఆదుకున్నందుకు, పేద విద్యార్థుల చదువు కొరకు ఆర్థిక సహాయం, పేద పిల్లల వైద్యం కోసం ఆర్థిక సహాయం, ఇలా అనేక రకాల సేవా కార్యక్రమాలను చేస్తున్నందుకు కొప్పుల మురళి విశిష్ట భారత్ సేవా రత్నం పురస్కారం వరించింది. ఆదివారం వైజాగ్‌లోని అక్షయ ఫంక్షన్‌హాల్‌లో తానుబెల్లి ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ వేడుకల కార్యక్రమం జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ శంకర్‌నాయుడు చేతులమీదుగా మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళికి పురస్కారం అందజేసి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ .. సేవలు చేసేందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. దీంతో మురళికు భద్రాచలం పట్టణ వాసులు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల శిఖరాగ్ర సమావేశానికి తరలిరండి

**-బెక్కంటి శ్రీనివాసరావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
వృత్తిపరంగా అంకిత భావం, ప్రవృత్తి పరంగా సామాజిక సేవలు చేసిన ఉపాధ్యాయులకు ఉన్నతాధికారులు ఇచ్చిన జిల్లా, రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు ఫిబ్రవరి 11న భద్రాచలంలో ఆట ప్రతినిధుల శిఖరాగ్ర సమావేశం 2024ను ఏర్పాటు చేసినట్లుగా ఆట వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆట జాతీయ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బెక్కంటి మాట్లాడుతూ .. ఆట జన్మస్థలం పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో ఉన్న తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనం నందు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం నిర్వహించబడునని వెల్లడించారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఆట జనరల్ బాడీ నిర్వహించి 2024 ఆట కార్యవర్గ ఎన్నికలు, ప్రమాణ స్వీకారం జరుగునని, అనంతరం 22 జిల్లాల ఆట జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొని ప్రస్తుత సమాజంలో ఉత్తమ ఉపాధ్యాయుల సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలు అందేవిధంగా ఆట నిర్వహించి సామాజిక కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ నిర్వహించి అందరి ఆమోదయోగ్యమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9849351370 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## రహదారిపై పెరిగిన రద్దీ

**-భద్రాచలం టూ చర్ల ప్రధాన రహదారిపై రోజు రోజుకు పెరుగుతున్న రద్దీ**

**-రహదారి విస్తరణ పనులు చేపట్టాలంటూ ప్రజలు, వాహనదారుల విజ్ఞప్తి**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం టూ చర్ల ప్రధాన రహదారిపై రోజు రోజుకు వాహనాలు ప్రయాణించే సంఖ్య ఎక్కువ అవడంతో రహదారి రద్దీగా మారింది. గతంతో పోలిస్తే ఈ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో అనేక వాహనాలు వెళ్తుండడంతో ప్రస్తుతం ఉన్న రహదారిపై అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి విస్తరణ పనులు జరగగా అప్పటి రద్దీ దృష్ట్యా నిర్మించిన డబుల్ రోడ్డు ప్రస్తుతం వాహనాల రాకపోకలకు సరిపోక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించాలని ఈ ప్రాంత వాసులు, వాహనదారులు కోరుతున్నారు. నిత్యం అనేకమంది యాత్రికులు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి స్వామి వారి దర్శనానికి వచ్చి భద్రాచలం దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చి వెళ్తుంటారు. ఇటీవల భద్రాచలం – పర్ణశాల రహదారి గోతుల మయంగా మారింది. చర్ల – వెంకటాపురం నుండి వందలాది ఇసుక లారీలు భద్రాచలం మీదుగా హైదరాబాద్ వెళ్లడంతో రహదారి పూర్తిగా మరమ్మత్తులకు గురైంది. రహదారిపై అనేక గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు సంభవించి ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సమీపంలో ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా వాసులు నిత్యం దుమ్ముగూడెం మండలం మీదుగా వెంకటాపురం నుండి వరంగల్, హైదరాబాద్ తదితర సుదూర ప్రాంతాలకు వివిధ వాహనాల్లో వెళ్తుంటారు. గత 5 సంవత్సరాలుగా భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ అధికమైంది. ముఖ్యంగా భద్రాచలం నుండి పర్ణశాల వరకు అయిన నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని వాహనదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

**– ఎస్ఎస్ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ ఎస్ ఎస్) విభాగం జిల్లా కోఆర్డినేటర్‌గా హరిక నాయుడు ఎంపికైన సందర్భంగా.. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాటాడుతూ.. మహిళలకు అండగా నిలిచేందుకు, వారి హక్కుల పరిరక్షణకు ఇది దోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ, వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.